# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 09, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు


## ఘనంగా పెద్దగట్టు జాతర



2లో...



2 లో..

### 317 జీవో ఉపాధ్యాయులకు..

# ఉపశమనం

**కోర్టు ఆదేశాలతో బదిలీలకు గ్రీన్‌సిగ్నల్**

**25 వేల మంది ఉపాధ్యాయులకు కలగనున్న ప్రయోజనం**

**12 నుండి దరఖాస్తుల స్వీకరణ**

**నడిగూడెం, ప్రభాతవార్త :** 317 జీవో ఆధారంగా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 19 జిల్లాల్లో మాత్రమే బదిలీలు చేపట్టగా నష్టం జరిగిందని, జరగబోయే బదిలీల్లో తమకు అవకాశం ఇవ్వాలని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రభుత్వానికి విన్నవించారు. తప్పని పరిస్థితుల్లో కోర్టును ఆశ్రయించారు. దీంతో రాష్ట్ర హైకోర్టు 317 జీవో ప్రకారం ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు కూడా ప్రస్తుతం చేపట్టిన బదిలీల్లో అవకాశం ఇవ్వాలని వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అంతే కాకుండా ప్రభుత్వాన్ని ఆదేశించింది. స్పందించిన ప్రభుత్వం ఇతర జిల్లాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు కూడా బదిలీలకు దరఖాస్తులు చేసుకోవాలని అవకాశం కల్పిస్తూ షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25 వేల మంది ఉపాధ్యాయులకు బదిలీలకు దరఖాస్తులు చేసుకునే వీలు కలిగింది.



### వేళా.. పాళా లేకుండా..


# విద్యుత్.. కోతలు

**ఆగమాగవుతున్న అన్నదాతలు**

**చేతులెత్తేస్తున్న క్షేత్రస్థాయి విద్యుత్ శాఖ అధికారులు**

**గుండాల, ప్రభాతవార్త :** వేళాపాళా లేకుండా విద్యుత్ కోతలు పెడుతుండడంతో వ్యవసాయ రైతాంగం ఆగమాగమవుతుంది. విద్యుత్ సరఫరా ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. జనవరి 1, 2018 నుండి వ్యవసాయ రైతాంగానికి 24 గంటల పాటు విద్యుత్ సరఫరా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాటి నుండి వ్యవసాయ రైతాంగానికి విద్యుత్ సరఫరా అందుతుంది. కాగా ఇటీవల వ్యవసాయ రైతాంగానికి ఆరకొరగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు అప్రకటిత కోతలు విధిస్తుండడంతో వ్యవసాయ రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

ఇటీవల ఎప్పుడు కరెండు వస్తుందో .. ఎప్పుడు పోతుందో.. ఎప్పుడో ట్రిప్ అవుతుందో క్షేత్రస్థాయిలోని సిబ్బందికే సమాచారం లేకుండా పోతుండడంతో నిర్వాహకులు సైతం చేతులెత్తేయాల్సి న పరిస్థితి దాపురించింది. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో రూ. 4,16,522 విద్యుత్ కనెక్షన్‌లు ఉండగా ఇందులో



2 లో..

## ప్రమాదాల నివారణే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్‌లు

**568 వాహనాలపై కేసులు నమోదు**

**మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడితే కఠిన చర్యలు**

**బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు**

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో స్పెషల్



2లో...

డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు పేర్కొన్నారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా సరైన వాహన పత్రాలు లేకుండా, రాంగ్ డ్రైవింగ్, నో హెల్మెట్, ట్రిపుల్



2లో...

## స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరించిన ఆర్టీసి ఎండి సజ్జనార్

మర్రిగూడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు లాస్ట్ మినిట్ రివిజన్ బుక్స్‌ను అందించడం జరుగుతుంది. ఈ ఏడాదికి సంబంధించి లాస్ట్ మినిట్ రివిజన్ బుక్స్‌ను ఆర్టీసీ ఎండి సజ్జనార్ బుధవారం హైద్రాబాద్ బస్ భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్ఆర్ ఫౌండేషన్

## దేవాలయాల అభివృద్ధికి కృషి

**: ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి**

బీబీనగర్, ఫిబ్రవరి 8

ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ పాలనలో దేవాలయాల అభివృద్ధికి పెద్దపీట వేసి అభివృద్ధి



2లో...

# 317 జీవోతో ఉపాధ్యాయులకు ఉపశమనం

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రంలో 317 జీవో కారణంగా ఎంతో మంది ఉపాధ్యాయులు ఇతర జిల్లాలకు బదిలీ కాగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రధానంగా సీనియారిటీ తక్కువగా ఉన్న ఉపాధ్యాయులు దూర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. కొంత కాలంగా కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ ఇబ్బందులకు గురయ్యారు. సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం జరగగా జూనియర్ ఉపాధ్యాయులు మాత్రం నష్టపోయారు. సదరు జీవోను అమలు చేయవద్దని గతంలో ఆందోళన చేపట్టినప్పటికీ ప్రభుత్వం వెంటనే జీవో అమలు చేయడంతో ఎంతో మంది ఉపాధ్యాయులు ఇతర జిల్లాలకు బదిలీ కాక తప్పలేదు. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 2021, డిసెంబర్ 6న 317 జీవో అమలుకు శ్రీకారం చుట్టింది. స్థానికత ఆధారంగానే ఉద్యోగాల కేటాయింపు జరగాలని రాష్ట్రపతి ఉత్తర్వుల్లో పేర్కొన్నప్పటికీ సీనియారిటీని ప్రాతిపదికగా తీసుకోవడంతో జూనియర్లకు నష్టం జరిగిందని ఆందోళనలు చేపట్టారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో బదిలీ అయిన ప్రదేశాలకు వెళ్లి జాయిన్ అయ్యారు. 317 జీవో ఆధారంగా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 19 జిల్లాల్లో మాత్రమే బదిలీలు చేపట్టగా నష్టం జరిగిందని, జరగబోయే బదిలీల్లో తమకు అవకాశం ఇవ్వాలని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రభుత్వానికి విన్నవించారు. తప్పని పరిస్థితుల్లో కోర్టును ఆశ్రయించారు. దీంతో రాష్ట్ర హైకోర్టు 317 జీవో ప్రకారం ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు కూడా ప్రస్తుతం చేపట్టిన బదిలీల్లో అవకాశం ఇవ్వాలని వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అంతే కాకుండా ప్రభుత్వాన్ని ఆదేశించింది. స్పందించిన ప్రభుత్వం ఇతర జిల్లాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు కూడా బదిలీలకు ధరఖాస్తులు చేసుకోవాలని అవకాశం కల్పిస్తూ షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25 వేల మంది ఉపాధ్యాయులకు బదిలీలకు ధరఖాస్తులు చేసుకునే వీలు కలిగింది. ఈ నెల 12 నుండి 14 వరకు ధరఖాస్తులు చేసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. దీంతో ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ అవకాశం చేయి దాటితే తిరిగి బదిలీలు ఎప్పుడు జరుగుతాయోనని ఆందోళన చెందారు. కోర్టు ఆదేశాలతో తమకు న్యాయం జరిగిందని వారంటున్నారు. అంతే కాకుండా 317 జీవో ప్రకారం బదిలీపై ఇతర జిల్లాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు గతంలో పనిచేసిన సర్వీస్‌ను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు బదిలీల మార్గదర్శకాలు కూడా జారీ చేశారు. గతంలో పనిచేసిన ఉమ్మడి జిల్లాల్లోని సర్వీస్‌ను పరిగణనలోకి తీసుకునే అవకాశం కలగడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీంతో బదిలీల ప్రక్రియకు అదనంగా మరో వారం రోజులు పట్టే అవకాశం ఉంది. జనవరి 27 నుండి బదిలీలకు సంబంధించిన ధరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 59 వేల ధరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. బదిలీలు, పదోన్నతులకు సంబంధించి సీనియారిటీ జాబితాలను కూడా సిద్ధం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇతర జిల్లాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు కూడా ధరఖాస్తులు చేసుకునే షెడ్యూల్ ఈ నెల 14 వరకు ఇవ్వడంతో తిరిగి అధికారులు ధరఖాస్తులు స్వీకరించే పనుల్లో నిమగ్నమయ్యారు. జీరో సర్వీస్ నిబంధన పరిగణనలోకి తీసుకోవడం లేదు. కోర్టు ఆదేశాలను పాటిస్తూ ఇతర జిల్లాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీల్లో అవకాశం కల్పిస్తున్నారు. మార్చి 14 నాటికి బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసే దిశగా అధికారులు షెడ్యూల్‌ను రూపొందించారు. బదిలీ, పదోన్నతులు పొందిన వారు ఈ విద్యా సంవత్సరం చివరి పనిదినం రోజున రిలీవ్ అయి బదిలీ అయిన స్థానాల్లో జాయిన్ కావాల్సి ఉంటుంది.

# దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి..)

చేస్తున్నట్లు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బీబీనగర్ మండలం మహాదేవపురంలోని అక్కన్న మాదన్న దేవాలయాల్లో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండోమెంట్ ఇన్స్‌పెక్టర్ సుమతి ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం చేయించి చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. చైర్మన్‌గా ఆకుల శ్రీనివాస్‌రావుతో పాటు మునిగళ్ల బాలపుష్ప కృష్ణ, దండెం వెంకటేశం, ఆకుల ప్రభాకర్, కందాడి వెంకటరాంరెడ్డి, చెవుల సత్తిరెడ్డి, ఠాకూర్ జస్వంత్ సింగ్‌లను ధర్మకర్తలుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఎక్స్ అఫిషియో సభ్యులుగా శృంగారం శ్రీమన్నారాయణ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన ధర్మకర్తల మండలి దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి కోసం అధిక



నిధులు వెచ్చించి ఆలయాలను అభివృద్ధి పరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు దేవరకొండ వేణుగోపాల్, మండల రైతు సమన్వయ కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, ఆలయ ఇఓ రుద్ర వెంకటేశం, నాయకులు మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, దండెం ప్రభాకర్, సంకూరి నాగరాజు, బొర్ర రమేష్, పంజాల రమేష్‌గౌడ్, జక్కి నగేష్, పాలకూర జంగయ్య, కురుమిండ్ల కృష్ణారెడ్డి, ఎలిమినేటి స్వామిరెడ్డి, గాండ్ల అశోక్, ఆముదాల పాండుగౌడ్, వెంగళ భాస్కర్‌రెడ్డి, మునగళ్ల మధు, ఆకుల సాయి, పచ్చిమట్ల వంశీగౌడ్, శివారెడ్డి, ఎలిమినేటి భాస్కర్‌రెడ్డి తదితరులున్నారు.

# మండలంలో గంజాయి సాగు కలకలం

**-గంజాయిని విక్రయానికి తీసుకెళ్తుండగా పట్టుకున్న ఎస్సై రతీష్**

**-మండలంలో గంజాయి సాగు ఇదే మొదటిసారి**



ఆళ్లపల్లి, ప్రభాతవార్త : మారుమూల ఏజెన్సీ గ్రామంలో గంజాయి సాగు కలకలం రేపింది. అంతర్గత పంటలు సాగు చేస్తూ అక్రమమార్గంలో డబ్బు సంపాదించుకోవాలని అనుకున్న రైతు గంజాయి సాగుకు సిద్ధపడ్డాడు. అక్రమమార్గంలో గంజాయిని విక్రయానికి తరలిస్తున్న తరుణంలో పోలీసులకు పట్టుపడిన సంఘటన బుధవారం ఆళ్లపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఈ విషయమై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి పోలీసులకు తెలిసిన సమాచారం ప్రకారం మండలంలోని పాతూరు గ్రామానికి చెందిన గొగ్గెల హనుమంతు తన వ్యవసాయ భూమిలో మొక్కజొన్న పంటలో రహస్యంగా అంతర్గత గంజాయిని సాగుచేసి డబ్బులు సంపాదించవచ్చునని గుర్తు తెలియని వ్యక్తి దగ్గర గింజలు సేకరించి గంజాయి సాగు చేశాడు. తన ఆరోగ్య పరిస్థితులు బాగోలేక తన బాబాయి కొడుకును గొగ్గెల జనార్ధన్‌ను ఆశ్రయించగా అమ్మటానికి సిద్ధపడిన యువకుడు రాత్రి సమయంలో గంజాయిని రవాణాకు సిద్ధమై వాహనం కోసం రోడ్డుపై ఉండగా .. ఎస్సై రతీష్ తన సిబ్బందితో అనుమానస్థితిలో ఉన్న యువకుడిని గమనించి అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా గంజాయి ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. వెంటనే ఆ స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించి బుధవారం కేసు నమోదు చేశారు. ఆ యువకుడు ఎండు గంజాయి సుమారు 4.5 కేజీలు, పచ్చిగంజాయి 5 కేజీల గంజాయి లభ్యమైందని, దీని విలువ సుమారు రూ.1,35వేలు ఉంటుందని తెలిపారు. ముందుగా సీ.ఐ ఇంద్ర, ఎస్సై రతీష్‌లు తమ సిబ్బందితో గంజాయి చేసిన ప్రదేశాన్ని పరిశీలించారు. హనుమంతురావు, జనార్ధన్‌లు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలియజేయ నున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీ.ఐ, ఎస్సైలు మాట్లాడుతూ .. మండలంలో యువత చెడు మార్గాలలో నడవ కుండా ఏజెన్సీలో గంజాయి సాగు, రవాణా, విక్రయాలు లాంటి చర్యలకు గాని, మరే ఇతర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే సీ.ఐ 9440795336 ఎస్సై : 7901146351 నెంబర్‌లను సంప్రదించి సమాచారం తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# వేళా.. పాళా లేని విద్యుత్ కోతలు

(మొదటి పేజీ తరువాయి..)

1,10,813 విద్యుత్ కనెక్షన్‌లు వ్యవసాయ సరఫరాకు ఉపయోగిస్తున్నారు. జిల్లాలో 220కేవీ 1,132 కేవీ 6,33/11 కేవీ 94 విద్యుత్ సబ్‌స్టేషన్‌లు ఉండగా వాటి పరిధిలో 32,115 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు ఉన్నాయి. ఇందులో 25,531 త్రిఫేస్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు ఉండగా సింగిల్ ఫేస్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు 6584 ఉన్నట్లు అధికారుల గణంకాలు వెల్లడిస్తున్నారు. వీటి పరిధి నుండి వ్యవసాయ రైతాంగానికి విద్యుత్ సరఫరా జరుగుతున్నది. ఇటీవల విద్యుత్ సరఫరా ఎప్పుడు వస్తుందో .. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొనడంతో కొంతమంది వ్యవసాయ రైతులు పంపు సెట్ల వద్దనే జాగారాలు ఉండాల్సిన దుస్థితి నెలకొన్నది. ఇటీవల వ్యవసాయ రంగానికి రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరా వస్తుండడంతో వ్యవసాయ పంపు సెట్‌ల వద్ద నిద్రాహారాలు మాని పంట పొలాలకు నీళ్ళు పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఉదయం వేళల్లో విద్యుత్ రంగానికి మరీ దారుణంగా సరఫరా జరుగుతుంది. అప్రకటిత విద్యుత్‌కోతలతో చిరుపొట్టదశకు వచ్చిన పంటలు నీళ్ళు లేక నోరులు తెరిచే ప్రమాదం దాపురించిందని వ్యవసాయ రైతాంగం గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు నిర్దిష్టమైన ప్రణాళిక ప్రకారం విద్యుత్‌ను సరఫరా చేసి వ్యవసాయ రైతాంగానికి ఏ మేరకు బాసటగా నిలుస్తారో వేచి చూడాల్సిందే..

# ఘనంగా పెద్దగట్టు జాతర

సూర్యాపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: సూర్యాపేట జిల్లా పరిధిలోని దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతరను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శ్రీమతి గుజ్జ దీపికా యుగేంధర్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్‌లు బుధవారం పెద్దగట్టును కుటుంబ సభ్యులతో వారి దర్శనం చేసుకున్నారు. వారికి ఆలయ చైర్మన్ కోడి సైదులు యాదవ్ సభ్యులు స్వామివారి ప్రతిమ, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ లింగమంతుల స్వామి వారి దర్శనం చేసుకోవడం సంతోషంగా ఉందని భక్తులకు ప్రభుత్వం తరపున అన్ని సౌకర్యాలు కల్పించామని ఇప్పటికే ఇతర రాష్ట్రాల నుండి బక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శనం చేసుకున్నారని అందరు క్షేమంగా వాళ్ల ఇంటికి చేరుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ కుశలయ్య, కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్‌లు

(మొదటి పేజీ తరువాయి..)

డ్రైవింగ్, ఓవర్ స్పీడ్, నో పార్కింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, విత్‌ౌట్ సీట్ బెల్టు, డ్రంక్ అ ండ్ డ్రైవ్ లాంటి వాటిపై టూ వీలర్స్ వాహనాలు 388, త్రీ వాలర్ వాహనాలు 14, ఫోర్ వీలర్స్ వాహనాలు 114, ఇతర వాహనాలు 52 మొత్తం 568 వాహనాలపై కేసులు నమోదు చేసి రూ. 204200 జరిమానా విధించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనదారులు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు వెంట పెట్టుకోవాలన్నారు. యువత, ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ప్రతి రోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై చర్యలు తప్పవన్నారు. అదే విధంగా బహిరంగ ప్రదేశాల్లో, పబ్లిక్ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

# స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరించిన ఆర్టీసి ఎండి సజ్జనార్

(మొదటి పేజీ తరువాయి..)



విద్యార్థులకు ఇలాంటి ప్రోత్సాహంగా మంచి కార్యక్రమాలు నిర్వహించడం విద్యాభివృద్ధికి తోడ్పడాటు ఇవ్వడం ఫౌండర్ పాండురంగారావు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో ఫౌండేషన్ భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చెందాలన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, విద్యారంగానికి సేవలందించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఆర్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గండికోట రాజేష్, జనరల్ సెక్రటరీ సోమజ్యోతి ప్రవళిక, ప్రణీత, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ పునర్ నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరు

## - నేరేడుచర్ల మండలానికి మరో అభివృద్ధి కానుక

## అందించిన ఎమ్మెల్యే శానంపూడి





నేరేడుచర్లరూరల్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ పునర్ నిర్మాణానికి దేవాదాయ శాఖనుండి హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి రూ.40 లక్షలు మంజూరు చేసి మండలానికి మరో అ భివృద్ధి కానుక అందజేశారు. దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో మాట్లాడి ఈ నిధులను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా మండల టిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమంతో పాటు అధ్యాత్మికతను పెంపొందించే విధంగా దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో, అన్ని ప్రాంతాలలో సమగ్రాభివృద్ధి కోసం ఎమ్మెల్యే కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# గుట్టపై నుండి పట్టణానికి బయలుదేరిన స్వామివారు

హుజూర్‌నగర్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టుపై గత ఐదురోజులుగా బ్రహ్మోత్సవాలు ముగించుకొని బుధవారం శ్రీస్వామివారుపట్టణానికి విచే ్చశారు. సీతారామ చంద్రస్వామిని పల్లకీలో గోదాదేవి, వేణుగోపాలస్వామివార్లను వివిధ వాహనాలపై అధిష్టించి పట్టణానికి తీసుకువచ్చారు. భక్తులే బోయిలుగా జయ జయధ్వానాలతో మేళతాళాలతో ఊరేగించారు. పట్టణంలోని ప్రజలు ఇంటి ముందు రంగవల్లులు దిద్ది మంగళహారతులతో స్వాగతం పలికారు. పూలు, పండ్లు, కొబ్బరికాయలతో స్వామికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇవో గుజ్జుల కొండారెడ్డి ప్రత్యక్షంగా పర్యవేక్షించి ఎలాంటి లోపాలు జరగకుండా స్వామిని దేవాలయానికి చేర్చారు. మహిళలు హారతులతో స్వామికి స్వాగతం పలికారు. గురువారం పవళింపు సేవ మహోత్సవంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి అవుతాయి.

# ఆర్టీసి ప్రయాణమే సురక్షితం, క్షేమం

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



ఆర్టీసి బస్సు ప్రయాణమే సురక్షితం, క్షేమమని మిరా ్యలగూడ ఆర్టీసి డిపో మేనేజర్ బొల్లెత్తు పాల్ అనా ్నరు. ప్రయాణీకులు ఆర్ట్ సి బస్సులకు చేరువయ్యేందుకు బుధవారం నేరేడుచర్లలో నిర్వహించిన కళాజాతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రయాణీకులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ప్రమాదాలకు గురికావద్దన్నారు. కరోనా ప్రభావంతో దూరమైన ప్రయాణీ కులను తిరిగి ఆర్టీసి బస్సులో ప్రయాణించే విధంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. బస్సు డిపోలు, మండలకేంద్రాలు, మేజర్ గ్రామ పంచాయితీలు, మున్సిపాల్టీలు ప్రధాన కూడళ్లలో ఆరీ ్టసి సేవలపై కళాకారులతో ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసి పథకాలు గడప గడపకు తీసుకెళ్లడమే ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాబృందం ఇంఛార్జ్ సిహెచ్.సంపత్, సభ్యులు పెంటోజి, గోపన్న, శ్రీహరి, సురేందర్, రమణారావు, వేణుగోపాల్, శ్రీనివాస్, వెంకటేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణ చేయడం సరికాదు

## ......సర్పంచ్ శ్రీదేవి శ్రీనివాస్

చింతపల్లి,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:



తమపై అసత్య ఆరోపణ చేయడం సరికాదని గోడకొండ్ల గ్రామ సర్పంచ్ శ్రీదేవి శ్రీనివాస్ అన్నారు. చింతపల్లి మండలం గ్రామ పంచాయితీ కార్యాలయంలో బుధవారం ఆమె గ్రామ కార్యదర్శి వార్డు సభ్యులీతో కలిసి గ్రామ సభ నిర్వహించారు. 2023 జనవరి నాటికి 274,17268 డ్రా చేయడం జరిగిందని, గ్రామాభివృద్ధికి సంబందించి గ్రామ పంచాయితి వర్కర్స్ జీతాలు,4481572 గ్రామ పంచాయితికి సంబందించి విద్యుత్ చార్జీలు 36,68582,అండర్ డ్రైనేజి కోసం 80,75,631,పల్లె ప్రగతి పనులకు సంబందించి 12,29614 గ్రామ పంచాయితీ పారిశుధ్య నిర్మాణం కోసం ట్రాక్టర్ ఆటోకి డీజిల్ ఖర్చు 443331,వీధి దీపాల కోసం 1185247 గ్రామ అభివృద్ధికి వినియోగించడం జరిగిందని తెలిపారు. గోడకొండ్ల గ్రామాఇవన్న చింతపల్లి మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. వార్డు సభ్యులు మహిళా గ్రామ సర్పంచ్ అని చూడకుండా తనపైఅసత్య ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. గ్రామ ప్రజలంతా సహకరిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తామని అన్నారు.

# దూపదీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షునిగా ఫణికుమార్

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం సూర్యపేట జిల్లా అధ్యక్షునిగా నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామానికి చెందిన అన్నంబొట్ల ఫణి కుమార్‌శర్మ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. యాదగిరి గుట్ట శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయ సన్నిధిలో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఫణి కుమారశర్మ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర ్చకుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. అర ్చక సంఘం పటిష్టతకు పాటుపడతానన్నారు. తన ఎంపి కకు సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర కమిటికి కృతజ్ఞతలు తెలిపారు.

# స్వయంభు శివలింగమునకు వైభవంగా అన్నాభిషేకం

మేళ్ళచెరువు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త


స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి



ఆలయంలో మాఘమాస బుధవారం సందర్భంగా హుజూర్‌నగర్‌కు చెందిన ఆర్యవైశ్య మహిళల సారధ్యంలో అన్నాభిషేకం, పంచామృతాభిషేకములు, సామూహిక కుంకుమార్చనలు, హారతులు, విశేషఅర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అనూష, సంధ్యా రాణి, ద్రాక్షాయణి, ఉమ, రాధిక, జ్యోతిలక్ష్మితో పాటు పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య మహళలు పాల్గొన్నారు.

# హాత్‌సే హాథ్ జోడో యాత్రకు తరలివెళ్లిన నాయకులు

చింతపల్లి,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:



రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర 4వేల కిలోమీటర్లు ముగించుకుని దానికి అనుబంధంగా హాథ్‌సే హాథ్ యాత్ర బుధవారం తెలుదేవరపల్లి గ్రామంలో మహాలక్ష్మమ్మ దేవాలయం వద్ద పిసిసి ప్రధాన కార్యదర్శి , మాజి శాసన సభ్యులు బాలు నాయక్ పాదయాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చింతపల్లి మండల కాంగ్రెస్ కార్యకర్తలు తరలివెళ్లారు. మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, ముచ్చర్ల యాదగిరి, అంగిరేకుల గోవర్ధన్, జిల్లా నాయకులు గడ్డం పురుషోత్తం, మాజి ఎంపిపి రవినాయక్, మాజి జెడ్‌పిటిసి హరి నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నర్సిరెడ్డి, కాసారపు శ్రీను, గోవిందు గిరి, జహంగీర్, నర్సింహ,శేఖర్, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం

చింతపల్లి,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఆదర్శ పాఠశాలలో ,మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో బుధవారం స్పర్స్ లెప్రసీ అవైర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు సలహాలు,సూచనలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధి నిర్మూలన పక్షోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇది మైకో బ్యాక్టీరియం లెప్రే వల్ల వస్తుందని,దీనికి ఎండిటి మందులు ప్రభుత్వ ఆసుపత్రులలో దొరుకుతాయని తెలిపారు. కుష్టు రోగులను ప్రేమతో ఆప్యాయంగా చూడాలని, వారి పట్ల వివక్ష చూపరాదని తెలిపారు. కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు.అదేవిదంగా కుష్టువ్యాధి లక్షణాలు చికిత్స నివారణపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది విజయ,జనార్ధన్ , యాదయ్య, పాఠశాల ప్రధానోపాద్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపిపి



మేళ్ళచెరువు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామంలో బుధవారం రూ.3 లక్షల 50వేలతో మండల పరిషత్ నిధులతో 9వ వార్డు పుర వీధులలో సిమెంట్ రోడ్డు పనులను ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార ్యక్రమంలో రం గిశెట్టి సైదయ ్య, శివంగుల రామనర్సయ్య, నూతల లక్ష్మిప్రకాశ్, శ్రావణం సైదులు, రాంబాబుతోపాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, వార్డు ప్రజలు పాల్గొనా ్నరు.

# క్రపవేశ పరీక్షల పట్ల విద్యార్థులకు అవగాహన

చింతపల్లి,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:

చింతపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశ పరీక్షలు రాసే విధానాలపట్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రైస్ ఉన్నిసా బేగం , ఉపాద్యాయులు బుధవారం అవగాహన కార్యకమ్రం నిర్వహించారు.ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి కృషి చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాద్యాయులు ఆంజనేయులు, చైర్మన్ కందుకూరి గిరి, ఉపాద్యాయులు విజయ్ కుమార్, గౌతమ్,వెంకన్న, కవిత, మధు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉపాధి పనులు వెంటనే ప్రారంభించాలి

మునగాల, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)



వ్యవసాయ కూలీల వలసలు నివారించేందుకు ఉపాధి పనులు కల్పించి రోజుకు రూ. 600 కూలీ ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఆకుపాముల, నరసింహాపురం గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదులో భాగంగా ఆయన వ్యవసాయ కూలీలను ఉద్దేశించి మాట్లాడారు. వ్యవసాయ పనుల పూర్తి కావడంతో కూలీలందరూ పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వలన కూలీలు ఆంధ్రా ప్రాంతానికి వలసబాట పట్టారని ఆయన విమర్శించారు. చట్టంలో అనేక లోపాలు ఉన్నాయని, అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోదీ సర్కార్ ఉపాధికి ఉరివేసే విధంగా తన విధానాన్ని కొనసాగిస్తుందని, అందుకే బడ్జెట్లో నిధులు తగ్గించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్లక్ష్యం చేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పతనం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, ఆరె రామకృష్ణారెడ్డి, తోకల లక్ష్మయ్య, గుండు కరుణాకర్, వెంకటమ్మ, కేశగాని జానమ్మ, వెంకటమ్మ, లక్ష్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలి

కోదాడ టౌన్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)



ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు బంధం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంవ ఈహెచ్ఎస్ అమలుకు ఉద్యోగ, ఉపాధ్యాయులతో ప్రత్యేక కమిటీ వేసి ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేసా_మని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను పారదర్శకంగా నిర్వహించాలని, ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చిన 10 వేల పిఎస్ హెచ్ఎం పోస్టులను నింపాలని, పండిట్, పీఈటి పోస్టులను ఉన్నతీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ విధానం వైపు మళ్లిన రాష్ట్రాల పట్ల కేంద్రం వైఖరి విపక్షపూరితంగా ఉండడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఒరుగంటి నాగేశ్వరరావు, ఎస్టియు రాష్ట్ర మహిళా కోకన్వీనర్ ఎం. వెంకటరమణ, జిల్లా ఆర్థిక కార్యదర్శి రూప్లానాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు గుండు ఆదినారాయణ, కందుల కిరీటం, జిల్లా కార్యదర్శి భిక్షం, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు రామచంద్రారెడ్డి, లోకేష్, యలగొండ శ్రీనివాస్, సాదె సురేష్, జి. సుదర్శన్, యల్లయ్య, ఉపేందర్, సురేష్ పాల్గొన్నారు.

## వన నర్సరీని పరిశీలించిన జడ్పీ సీఈవో



మునగాల, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని వన నర్సరీని, చెరువు కట్ట శివాలయం వద్ద నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను బుధవారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి జి. సురేష్ పరిశీలించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ క్రీడా ప్రాంగణాల కోసం భూమిని గుర్తి_ంచాలన్నారు. స్థానిక అధికారులు ప్రభుత్వ భూములను గుర్తించి క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు కావాల్సి న అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు తీసుకోవాల్సి న చర్యలను గురించి వివరించారు. పారిశుద్యం, తాగు నీటి నిర్వహణ, చెత్త సేకరణ, ఇంటి పన్నుల వసూళ్ల గురించి సమావేశంలో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యలకా బిందు నరేందర్రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ కృష్ణ, ఎంపీవో భూపాల్రెడ్డి, గ్రామ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి కృషి చేస్తా



అనంతగిరి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని బొజ్జగూడెం తండాలో నూతనంగా నిర్మిస్తు_న్న శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు బుధవారం ఆమె నూతనంగా నిర్మిస్తున్న ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ముందుగా ఆలయ నిర్మాణ ప్రదేశంలో పూజలు నిర్వహించారు. దేవాలయ నిర్మాణానికి అన్ని విధాలుగా సహకారమందిస్తానన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ఆమెను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

---------------------------

## సత్యనారాయణ ఆశయాలను సాదిద్దాం: బత్తినేని



కోదాడ రూరల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)

మున్సి పాలిటీ పరిధిలోని తమ్మర గ్రామానికి చెందిన కామ్రేడ్ తమ్మినేని సత్యనారాయణ ఆశయాలను సాధించిన నాడే మనం ఆయనకిచ్చే ఘన ని వాళి అని సీపీఐ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు పార్టీ శ్రేణు లకు పిలుపునిచ్చారు. బుధవారం గ్రామంలో సత్యనారాయణ స్మారక స్థూ పం వద్ద 18వ వర్ధంతి కార్యక్రమాన్ని సత్యనారాయణ భార్య సరోజనమ్మ, కుమారుడు రమేష్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బొల్లు ప్రసాద్, పోతురాజు సత్యనారాయణ, బత్తినేని హనుమంతరావులు స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తమ్మర గ్రామశాఖ లో పార్టీ బలోపేతానికి కృషి చేసి పేద ప్రజల పక్షాన నిలిచి పార్టీ ఆధ్ వ్యర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. అధ్యక్షతన ఈ కార్యక్రమంలో మాతంగి ప్రసాద్ కోటి నారాయణ, కమతం పుల్లయ్య, కుటుంబరావు, రామకృష్ణ, రమేష్, శ్రీను, గోవిందరావు, పుల్లయ్య, కర్ణ య్య, కృష్ణయ్య, దిబ్బయ్య, నగేష్, గోవర్ధన్, కాంతారావు, భిక్షం పాల్గొన్నారు.

## కిట్స్లో ప్రాంగణ ఎంపికలు



కోదాడ రూరల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బెంగుళూరుకు చెందిన ప్రోటీన్ ఐటి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ప్రోటీన్ ఐటి సంస్థ ఆధారిత సంస్థ మానవ వనరుల విభాగానికి చెందిన సీనియర్ మేనేజర్లు అరుణ్ అట్కూర్, గణేష్బాబు, సాయిబాబా, నవీన్ పాల్గొని విద్యార్థినిలకు వ్రాత పరీక్ష, టెక్నికల్ రౌండ్, హెచ్ఆర్ విభాగాలలో విడతల వారీగా ఎంపిక చేసిన అర్హులైన 65 మందికి ఉద్యోగ అర్హత పత్రాలను అందించినట్లు తెలిపారు. వీరికి వార్షిక వేతనం రూ. 3.50 లక్షలు అందించనున్నట్లు హెచ్ఆర్ మేనేజర్ గణేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కళాశాల అకాడమిక్ సలహాదారు పోతుగంటి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్కుమార్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జునరావు, వివిధ విభాగాధిపతులు, ప్రాంగణ నియామక అధికారులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భగత్



హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 8:

అనుముల మండలం మారేపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం నిర్వహించిన రథోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే భగత్ను ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, సర్పంచ్ గుండెబోయిన వెంకన్న, వెంకటరెడ్డి, రాములు, నరేందర్రావు, రవీందర్రెడ్డి, నాగరాజు, వెంకటరెడ్డి, సైదులు, మాజీ సర్పంచ్ గోన శ్రీనివాస్రావు, దేవాలయ చైరమన్ గడిద శ్రీకాంత్, ఉపసర్పంచ్ ఏడుకొండలు, గ్రామ అధ్యక్షులు మట్టపల్లి వెంకన్న, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కిషోర బాలికలకు వివిధ కోర్సులపై ఉచిత శిక్షణ

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 8:

అనుముల ఐసీడీఎస్ అధ్వర్యంలో దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం నల్లగొండ వారి అధ్వర్యంలో 14 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల కిషోర బాలికలకు బ్యూటీషియన్, టైలరింగ్ కోర్సులపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సీడీపీవో గంధం పద్మావతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టైలరింగ్ కోర్సుకు 25 మంది 8వ తరగతి చదువుకున్న బాలికలకు 45 రోజులు, బ్యూటీషియన్ కోర్సుకు 25 మంద 8వ తరగతి చదువుకున్న బాలికలకు 30 రోజులు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల బాలికలు ఐసీడీఎస్ అనుముల కార్యాలయంలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## ఫ్లెక్సీలు చింపిన వారిపై చర్యలు తీసుకోవాలి



కోదాడ రూరల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)

మహాశివరాత్రి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తమ నాయకుల ఫ్లెక్సీలను చింపిన వారిపై చర్యలు తీసుకోవాలని కోదాడ రూరల్ సిఐ నాగదుర్గాప్రసాద్కు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాధు చేశారు. బుధవారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ సరిహద్దులో మహాశివరాత్రి సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన తమ నాయకులు నల్లగొండ ఎంపి ఉత్తమ్కుమార్రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిల ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు గతంలోనూ అనేకమార్లు చింపివేస్తూ ప్రశాంతంగా ఉన్న గ్రామంలో ఘర్షణలు సృష్టించే విధంగా ప్రవర్తిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో అనేక పార్టీలో అధికారంలో ఉన్నప్పటికీ ఎప్పుడూ కూడా ఈ విధంగా ప్రవర్తించలేదని ప్రస్తుతం ఇటువంటి రాజకీయాలు చేయ డం భాదాకరంగా ఉందన్నారు. ఫిర్యాధు చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కాసాని రామారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేపూరి వెంకటాచారి, ముత్తవరపు వీరయ్య, రాధాకృష్ణ పాల్గొన్నారు.

## పనులు వేగవంతం చేయాలి

నడిగూడెం, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)

మండలంలోని రత్నవరం గ్రామ ప్రాథమిక పాఠశాల – 1లో మన ఊరు – మన బడి కింద చేపట్టిన పనులను బుధవారం ఎంపీడీవో యర్రయ్య పరిశీలించారు. మరుగుదొడ్ల నిర్మాణం కొనసాగుతుండడంతో పనులు వేగవంతం చేయాలని సూచించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి, సౌకర్యాల కల్పనకు మన ఊరు – మన బడి పథకం అమలు చేస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో లింగారెడ్డి, సర్పంచ్ పగడాల పద్మ ప్రభాకర్రెడ్డి, పంచాయితీ కార్యదర్శి శ్రీను, ఉపాధ్యాయులు రవీందర్, కృష్ణయ్య, నందిగామ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి యాదవ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలి

చిట్యాల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



ప్రతి యాదవ కుటుంబానికి రై. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేయాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుకల శ్రీనివాస్‌యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం చిట్యాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంఘం జాతీయ అధ్యక్షుడు మేకల రాములు ఆధ్వర్యంలో చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న సంఘం నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం తగదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక యాదవులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లోని బంజరు భూములను మేకల, గొర్రెల పెంపకానికి కేటాయించాలని కోరారు. సబ్సిడీ గొర్రెల పథకం ద్వారా నగదు బదిలీ చేయాలని, రాష్ట్రంలో 7.60 లక్షల మంది డిడిలు కట్టగా కేవలం 3.46 లక్షల మందికి మాత్రమే సబ్సిడీ గొర్రెలు అందించారని విమర్శించారు. యాదవులు కట్టిన డిడిల డబ్బుల ద్వారానే గొర్రెలు ఇచ్చి మాకు అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. యాదవులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రతి యాదవ కులస్తునికి రూ. 10 లక్షల ఇన్స్యూరెన్స్ వర్తింప జేయాలని, యాదవులకు నామినేటెడ్ పోస్టుల్లో తగిన ప్రాతి నిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు జటంగి వెంకట నర్సయ్య, జిల్లా నాయకులు బిట్టు ముత్తయ్య, చిట్యాల యాదవ సంఘం నాయకుడు ఎద్ద మహాలింగం యాదవ్, యువజన నాయకుడు కొసనం అశోక్ తదితరులు ఉన్నారు.

# మన ఊరు - మన బడి పనుల పరిశీలన

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మండలంలోని ఆరెగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా డీఈవో బొల్లారం భిక్షపతితో కలిసి బుధవారం సందర్శించారు. మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను పరిశీలించారు. పనుల వివరాలను ప్రధానో పాధ్యాయురాలు ఉదయను అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు.

# దడ పుట్టిస్తున్న కోనోకార్పస్ మొక్కలు

## పుప్పొడితో శ్వాసకోశ, ఆస్తమా, ఎలర్జీ వ్యాధులు

చిట్యాల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో సుందరీకరణ కోసం, హరితహారం కార్యక్రమంలో కోనో కార్పస్ మొక్కలను విరివిగా పెంచారు. ఈ మొక్క పేరు వింటేనే పర్యావరణమిత్రులు, వృక్షశాస్త్రవేత్తలు హడలెత్తిపోతున్నారు. ఈ మొక్క నిటారుగా, ఏపుగా పెరిగి నిత్యం పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. ప్రజలకు శ్వాసకోశ సమస్యలు తలెత్తుతున్నాయని మున్సిపాలిటీలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఈ కోనో కార్పస్ మొక్కలలో అనేక జాతులు ఉన్నాయి. వీటిని మాంగ్స్ మొక్కలు అని కూడా పిలుస్తారు. తక్కువ కాలంలో ఏపుగా పెరగడం, వేర్లు లోతుకుపోవడం వల్ల అన్ని కాలాల్లో పచ్చదనంతో కళకళలాడడం ఈ మొక్కల ప్రత్యేకత. కార్పోరేషన్లు, మున్సిపాలిటీలలో ఈ మొక్కను సుందరీకరణ కోసం ఉపయోగిస్తున్నారని, రోడ్లకు ఇరువైపున, జాతీయ రహదారికి ఇరువైపులా మధ్యలో రావడం వలన పచ్చదనంతో నిండిపోతున్నాయి. చిట్యాల మున్సిపాలిటీలో ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా జాతీయ రహదారికి ఇరువైపులా ఈ మొక్కలను వందలాదిగా నాటారు. నర్సరీలలో పెంచవద్దని, హరితహారంలో వీటిని నాటవద్దని క్షేత్రస్థాయిలో ఆదేశాలు ఉన్నా వీటిని నాటుతున్నారు. వీటిని నిషేధించాలని పర్యావరణవేత్తలు, ప్రజలు కోరుతున్నారు.

# పాఠశాలకు క్రీడా సామాగ్రి అందజేత

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యా ర్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఆదర్శ ఆధ్వర్యంలో రూ. 10 వేలు విలువైన లూడో, స్నేక్, క్యారమ్, చెస్ బోర్డులు, టెన్నికాయిట్ రింగులు, స్కిప్పింగ్ తాళ్లు, వాలీబాల్, నెట్, హ్యాండ్‌బాల్ తదితర క్రీడా సామా గ్రిని కొనుగోలు చేసి బుధవారం సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ, ప్రధానోపాధ్యాయులు చెన్నూరు నర్సింగరావులకు క్లబ్ సభ్యులు అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ చదువుతో పాటు ఆటలు ఆడితేనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పోలిశెట్టి యాదయ్య, ప్రధాన కార్యదర్శి దోలె నర్సాజి, ప్రథమ ఉపా ధ్యక్షులు పెండ్యాల రమేష్, పూర్వ అధ్యక్షులు ప్రభాకర్‌రావు, క్లబ్ సభ్యులు పానకంటి వెంకట్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పది విద్యార్థుల అల్పాహారానికి నగదు అందజేత

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మండలంలోని గుండ్రాంపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రత్యేక తరగతులకు ఖాళీ కడుపులతో హాజరై ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశ్యంతో అల్పాహారంతో సరైన పౌష్టికాహారం అందించి ఆకలి తీర్చడం కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ గ్రేటర్ ఆధ్వ ర్యంలో బుధవారం రూ. 15 వేల నగదు, బిస్కెట్ ప్యాకెట్లను పాఠశాల ప్రధానో పాధ్యాయులు నర్సింగరావుకు క్లబ్ బృందం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని వారు సూచించారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించేందుకు విద్యార్థులు కృషి చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ, లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మోహన్‌రావు, అధ్యక్షుడు చెరుకు నర్సింహ, ప్రధాన కార్యదర్శి జయరాం, కేబినెట్ కార్యదర్శి బండ సాగర్‌రెడ్డి, చైర్ పర్సన్ రవీందర్‌రావు, సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలం లోని వట్టిమర్తి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రూ. 31 లక్షల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ. 10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వసతుల కల్పనకు నిధులు కేటాయించి అభివృద్ధి చేశామన్నారు. పేద వర్గాల సంక్షేమం కోసం కెసిఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. రాజకీయాల కతీతంగా కెసిఆర్‌కు అండగా నిలవాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర రవీందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎంపీడీవో లాజర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అవుల అయిలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పర్నే నరేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రుద్రారపు భిక్షపతి, నాయకులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, సుంకరి యాదగిరి, మర్ల రాంరెడ్డి, కర్నాటి ఉప్పలరెడ్డి , మేడి కిష్టయ్య, నర్రా భిక్షంరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

చిట్యాల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



రాష్ట్ర రైతాంగానికి ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీని చేస్తామని ఇచ్చిన హామీ నాలుగు సంవత్సరాలు అవుతున్నా రుణమాఫీ కాలేదని నిరసన తెలుపుతూ బిజెపి పార్టీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి తరలిన బిజెపి పట్టణ, జిల్లా నాయకులను బుధవారం హైద్రాబాద్‌లో పోలీసులు అరెస్టు చేశారు. నాయకులను ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్, జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి, భవనం మధుసూదన్‌రెడ్డి, జిల్లా నాయకులు కన్నెబోయిన మహాలింగం, నవీన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన సుంకరి రాము ఇటీవల మృతి చెందడంతో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌కుమార్‌రెడ్డి గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో సమకూర్చిన రూ. 10 వేల నగదును ట్రస్టు సభ్యులు బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మర్రి అబ్బయ్య, ట్రస్టు సభ్యులు గుత్తా రవీందర్‌రెడ్డి, రూపని ఎల్లయ్య, ఊడుగు పాండు, పాకాల బాలరాజు, గుండెబోయిన మల్లయ్య, సుంకరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

*శాలిగౌరారం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*




శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి సహకారంతో శాలిగౌరారం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండల వైద్యాధికారి వెంకన్న, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డిలు ప్రారంభించారు. లయన్స్ ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు బి. ఫణికుమార్ 110 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 50 మందికి కంటి ఆపరేషన్లు చేయాలని నిర్ధారించారు. వీరికి సూర్యాపేట లయన్స్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుడిగె శ్రీనివాసులు, దునక వెంకన్న, ఉపాధ్యక్షులు బచ్చు ఆంజనేయులు, రామడుగు వెంకట్రామశర్మ, చిర్రబోయిన శ్రీనివాస్, గుండ్ల రామ్మూర్తి, దామెర్ల శ్రీనివాస్, బల్లెం ప్రణయ్ తరంగ్, చిర్రబోయిన రమేష్, గుండు శంకర్, వైద్య సిబ్బంది అమర్‌కుమార్, మొలుగూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర వస్తువుల అందజేత

*చిట్యాల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



సత్య సాయిబాబా ట్రస్టు ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర వస్తువులను అందజేశారు. బుధవారం మున్సిపాలిటీలోని 2వ వార్డులో సల్ల లక్ష్మమ్మకు వార్డు కౌన్సిలర్ కోనేటి కృష్ణ, ట్రస్టు సభ్యుడు మేడిశెట్టి ఝాన్సీ అంజయ్య నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు వారిని పలువురు అభినందించారు.

# అంధత్వాన్ని నివారిద్దాం

*శాలిగౌరారం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిసున్న కంటి వెలుగు కార్యక్రమంలో 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికీ పరీక్షలు చేస్తున్నారని ఉపసర్పంచ్ బండారు మల్లయ్య అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పలవంచ గ్రామపంచాయితీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కెవెన్ చారి, డాక్టర్ నాగలక్ష్మి, సువర్ణ, సౌజన్య, రాజేశ్వరి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో కూడా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని నార్కట్‌పల్లి మండల వైద్యఅధికారి సారా సుల్తానా అన్నారు.కంటి వెలుగు కార్యక్రమ అమలులో భాగంగా మండలంలోని చెర్వుగట్టు, నార్కట్‌పల్లి గ్రామ పంచాయితీలలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నందున ప్రజలు అధిక సంఖ్యలో ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సిమెంట్ బెంచీల పంపిణీ

*నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని సదరం క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆరు సిమెంట్ బెంచీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి సిమెంట్ బెంచీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో సదరం క్యాంపుకు వచ్చిన మానసిక, శారీరక దివ్యాంగుల కోసం సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. సిమెంట్ బెంచీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ మాతృ, డిపిఆర్‌వో శ్రీనివాస్, సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్. వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జె. శ్రీశైలం, గౌరవాధ్యక్షులు రంగయ్య, సంఘం కోర్ కమిటీ చైర్మన్ మోహన్‌రావు, రామలింగం, ఆంజనేయులు, సంతోష్‌రెడ్డి, యాదగిరి, హుస్సేన్, శంకర్,



సత్యం, వాసుదేవ్, పుల్లయ్య, రమేష్, కౌన్సిలర్లు పబ్బు సాయిశ్రీ సందీప్, గోగుల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలను సందర్శించిన ఎన్‌జి కళాశాల విద్యార్థులు

*నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాల రాజనీతిశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులు రాష్ట్ర శాసనమండలి, శాసనసభ సమావేశాలను ప్రత్యక్షంగా సభలు నడుస్తున్న తీరును విద్యార్థులు సభలో బడ్జెట్‌పై జరుగుతున్న చర్చను గ్యాలరీ ద్వారా వీక్షించారని రాజనీతిశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ యాదగిరి తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్‌శ్యామ్ మాట్లాడుతూ విద్యార్థులు అకాడమిక్ విషయాలతో పాటు శాసన వ్యవస్థ, భారత రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడంతో పాటు శాసనసభ సమావేశాలు జరిగే తీరు, ఎడ్యుకేషన్ టూర్‌లో భాగంగా ప్రత్యక్షంగా వీక్షించడం ద్వారా సమాజంలో వివిధ రంగాలలో రాజ్యాంగ అమలు తీరును అర్థం




చేసుకోవచ్చని తెలియజేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం, గ్రంథాలయం సందర్శించడం ద్వారా డిగ్రీ చదువుతున్నటువంటి విద్యార్థులు ఉన్నత విద్యలో భవిష్యత్‌లో రాణించడానికి విద్యా విషయక పర్యటన ఎంతగానో దోహదం చేస్తుందని కళాశాల గ్రంథ పాలకులు యాదగిరిరెడ్డి, వేణు, దీపిక, మల్లేశం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు పరిరక్షణ సమితి ర్యాలీని విజయవంతం చేయాలి

*నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



ఈ నెల 10వ తేదీన నిర్వహించే సమాచార హక్కు పరిరక్షణ సమితి ర్యాలీని విజయవంతం చేయాలని ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని తిరుమలనగర్ నుండి బండమీదిగూడెం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో కోలాట కళాకారులచే ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ అపెక్స్ కమిటీ కన్వీనర్ వైద్యం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లోక్‌పాల్‌ను బలోపేతం చేయడం ద్వారా బలపడుతుందని తెలిపారు. అందులో భాగంగా 12769 గ్రామాల్లో వారధి పలికామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ బండమీది అంజయ్య, జిల్లా కన్వీనర్ కత్తి భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర కోకన్వీనర్ చేపూరి సతీష్‌కుమార్, మహిళా విభాగం నాయకురాలు జినుగు జ్యోతిరెడ్డి, జిల్లా మహిళా కన్వీనర్ చింతపల్లి సదాలక్ష్మి, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ బచ్చుగోని దేవేందర్, మహిళా విభాగం కోఆర్డినేటర్ దుబ్బ కొండమ్మ, జ్యోతి, జీనుగు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలి

*నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



వాహనదారులంతా ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వన్‌టౌన్ సీఐ రౌతు గోపి తెలిపారు. జిల్లా ఎస్పీ అపూర్వరావు సూచనల మేరకు బుధవారం పట్టణంలో వాహనదారులకు అవగాహన కలి ్పంచారు. నెంబర్ ప్లేటు సక్రమంగా లేని, మైనర్ డ్రైవింగ్, సరుకు రవాణా వాహనాల మీద ప్రయాణీకులను తరలించే వాహనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి 45 వాహనాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. వాహనానికి సంబంధించి నెంబర్ ప్లేట్ ప్రాముఖ్యత, చిన్న పిల్లలకు వాహనాలు అప్పగిస్తే జరిగే అనర్థాలు, ప్రమాదాలు, సరుకు రవాణా వాహనాలు ప్రమాదాలకు గురైనప్పుడు వాటిలో ప్రయాణించే ప్రయాణీకులకు జరిగే నష్టం జరిగే నష్టాల గురించి స్పష్టంగా తెలియజేసి అవగాహన కల్పించారు. నెంబర్ ప్లేట్ వాహనాలకు నెంబర్ ప్లేట్ ఫిక్స్ చేయించి వారికి విధించిన చలానాల మొత్తాన్ని మీ సేవ ద్వారా చెల్లించిన అనంతరం వారి వాహనాలను వారికి అప్పగి ంచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి బలం

**..... బిజెపి**

*చింతపల్లి,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

గ్రామ స్థాయినుండి కార్యకర్తలు బలంగా ఉంటేనే పార్టీ అభివృద్ధి చెందుతుందని బిజెపి చింతపల్లి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ ఒక ప్రకటనలో అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10నుండి 25వ తేదీవరకు జరగబోయే ప్రజా ఘోష బిజెపి భరోసా కార్యక్రమం విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రమేష్ కార్యకర్తలకు సూచించారు.వారివెంట మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్, సందుపట్ల రాజేష్, సాగర్ కుందేళులన శ్రీశైలం, యాచారపు ఆంజనేయులు ఉన్నారు.



## గాయపడిన గీత కార్మికుడికి ఆర్థిక సహాయం అందజేత

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన గీత కార్మికుడు పసుల వెంకటయ్య ఇటీవల తాటిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. తీవ్ర గాయాలకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని అఖిల భారత గౌడ సంఘం యువజన విభాగం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ వీరమల్ల కార్తీక్, గీత పనివారుల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరిగౌడ్‌లు అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూర్నేళ్ల వేములయ్య సహకారంతో తాటి కార్పోరేసన్ చైర్మన్ బుర్ర వెంకటేశం దృష్టికి తీసుకెళ్లారు. వైద్యం కోసం మంజూరు చేసిన రూ.15 వేల చెక్కును బుధవారం గీత కార్మికుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులు బాలగోని మల్లేశం, నీళ్ల మల్లేశం తదితరులున్నారు.

## ఖైతాపురంలో 'దివీస్' ఉచిత పశువైద్య శిబిరం

చౌటుప్పల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త



పాడి పశువుల సంక్షేమం కోసం దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని ఖైతాపురం సర్పంచ యాదయ్య అన్నారు. లింగోజిగూడెంలోని దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం సహకారంతో గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్యులు పశువులకు, మేకలు, గొర్రెలకు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, గ్రామస్తులు, పశువైద్య సిబ్బంది తదితరులున్నారు.

## ఇండ్లు స్థలాలను మంజూరు చేయాలి

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త

అర్హులైన నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణాల కోసం



రూ.5 లక్షలను అందించాలని కోరుతూ బుధవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో గుంటోజు శ్రీనివాసచారి, దోడ యాదిరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, చింతకాయల నర్సింహా, పిట్ట రాములు, జనిగల నర్సింహా, సుర్వి కృష్ణమూర్తి, దవుల జంగయ్య, సుర్వి కిరణ్, గంగదేవి భిక్షపతి, కుక్కల అంజయ్య, కేసిరెడ్డి యాదవరెడ్డి, సిరగోని మారయ్య, బద్దుల వెంకటేశం, శంకర్ తదితరులున్నారు.

## మానవత్వం చాటుకున్న పోచంపల్లి అర్బన్ బ్యాంకు ఉద్యోగులు

చౌటుప్పల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త



పోచంపల్లి అర్బన్ బ్యాంకు చౌటుప్పల్ బ్రాంచ్ ఎటిఎంలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహించిన కస్తూరి సంతోష్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబానికి తమవంతు సహాయంగా మానవత్వ దృక్పదంతో పోచంపల్లి బ్యాంకు పాలకవర్గం, బ్యాంకు సిబ్బంది కలిసి సమకూర్చిన రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని మృతుని భార్య కస్తూరి మౌనికకు చౌటుప్పల్ బ్రాంచ్ కార్యాలయంలో బుధవారం బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం, సిఇఓ సీత శ్రీనివాస్, మేనేజర్ రచ్చ శ్రీనివాస్‌ల చేతుల మీదుగా అందజేసి మానవతా విలువలను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు కాసర్ల సంధ్యారాణి, వల్లకీర్తి శ్రీనివాస్, సీత దయాకర్, గంజి శివ, ఊడుగు కార్తీక్, భువనగిరి సాయిగణేష్, ఎన్‌వికె.రంగారావు, విడెం వినోద్ కుమార్, బోయనపల్లి శ్రీనివాస్ రావు, ఖాతాదారులు భాస్కర్, మృతుని కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

## 13న జాతీయ రహదారుల దిగ్బంధనం : ఎమ్మార్పీఎస్

చౌటుప్పల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త



ఈ నెల 13న హైద్రాబాద్-విజయవాడ రహదారి దిగ్బంధనంను విజయవంతం చేయాలని లక్కారం ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. లక్కారం ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ ఎన్నికలను బుధవారం నిర్వహించగా ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్, ఎంఆెఫ్ నాయకులు హాజరై మాట్లాడుతూ గత 28 ఏళ్లుగా ఎస్సీల వర్గీకరణకు మద్దతుగా నిలిచిన బిజెపి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 8 ఏళ్లు గడుస్తున్నా ఫలించలేదని ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ నల్ల చంద్ర స్వామి, ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకులు ఊదరి వెంకటేష్ మహాజన్, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బోయ లింగస్వామిలు అన్నారు. ఈ సందర్భంగా ఎర్ర శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామశాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఊదరి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా బాలకృష్ణ, అధికార ప్రతినిధిగా ఎర్ర శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా సుక్క ప్రవీణ్, సహాయ కార్యదర్శులుగా ఎర్ర దిలీప్, ఎర్ర గణేష్, కార్యవర్గ సభ్యులుగా నందగిరి కిరణ్, ఎర్ర శ్రావణ్, ఎర్ర శ్రీధర్, చాట్ల వెంకటేశం, ఎర్ర చింటు, గ్యార శ్రీశైలం, కడుపు శివ, ఎర్ర శివాజీ, ఎర్ర శ్రీకాంత్, వెంకటేశం తదితరులున్నారు.

## చౌటుప్పల్‌లో యాదవుల ముందస్తు అరెస్టు

చౌటుప్పల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త

అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న యాదవ సంఘం ప్రతినిధులను బుధవారం ఉదయం పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో యాదవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకల శ్రీనివాస్ యాదవ్, జెటంగి వెంకట్ నర్సయ్య, మార్గం నర్సింహా, నల్ల నాగరాజు, బోయ ముత్యాలు తదితరులున్నారు.



## విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్స్‌పై శిక్షణ

చౌటుప్పల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త




చౌటుప్పల్‌లోని గాయత్రి డిగ్రీ కళాశాలలో టాస్క్ తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సమక్షంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఐదు రోజుల పాటు నిర్వహించే స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటిట్యూడ్ అండ్ రీజనింగ్, 21 సెంచరీ ట్రాన్స్ఫార్మర్ స్కిల్స్‌పై అవగాహన కల్పించారు. శిక్షణను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల కరస్పాండెంట్ బీమిడి సుభాష్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో నిపుణులు మార్క్ లూయిస్ హోరో, భార్గవి, భాస్కర్, ప్రిన్సిపల్ ఆంజనేయులు తదితరులున్నారు.

## బ్యాటరీలను దొంగిలించిన ముఠా అరెస్టు

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలంలో గత పది రోజులుగా జనగాం, పుట్టపాక, సర్వేల్ తదితర గ్రామాల్లో ట్రాక్టర్ బ్యాటరీల చోరీ జరిగిన విషయంపై సంస్థాన్‌నారాయణపురం ఎస్ఐ యుగేందర్‌గౌడ్ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిందితులను బుధవారం పట్టుకున్నారు. పోలీసు సిబ్బందితో కలిసి చౌటుప్పల్ మండలం తంగేడుపల్లిలోని భారత్ పెట్రోల్ బంకుకు చేరుకుని నిందితులైన వాంకుడోతు డాకు, నేనావత్ స్వప్నలను పట్టుకున్నారు. శోభన్, ఎస్లావత్ జ్యోతి, సబావత్ సునితలతో పాటు మారుతీ సుజుకీ సియాజ్ కారుతో పాటు వైర్ కట్టర్లు, ఆక్సిర్ బ్లేడ్లు, స్కూల్ డ్రైవర్లు, స్పానర్సలను స్వాధీనం చేసుకున్నారు. రెండు అమ్రాన్ బ్యాటరీలతో పాటు రూ.16 వేల నగదును నిందితుల నుంచి జప్తు చేసుకున్నారు.

## వెంకంబావిలో కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలం వెంకంబావితండా గ్రామ పంచాయతీలో బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ పానుగోతు పాండురంగా నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రజలకు కంటి పరీక్షలను నిర్వహించి ఉచితంగా సమకూర్చిన కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా॥దీపక్, పుష్ప, మీనా, దేవేందర్, కెమినా, లక్ష్మీ, మహాముని, సునిత, శాంతి, సిసి వెంకటయ్య, విఓఎ ద్యాస, ఉప సర్పంచ విజయలక్ష్మీ, భాస్కర్, శ్రీను, రఘు, ఘంశ, సుశీల, మంజుల, రాజు, శంకర్, లాల్‌సింగ్, రఘు, మోత్య, రూప తదితరులున్నారు.

## పెండింగ్‌లో ఉన్న 4 ప్రోత్సాహకం విడుదల చేయాలిన వినతి

ఆలేరుటౌన్, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త:



నార్ముల్ మదర్ డెయిరి లింగాల శ్రీకర్‌రెడ్డి ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి పశుసంవర్ధక శాఖ మాత్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ హైదరాబాద్ అసెంబ్లీ ఆవరణంలో బుధవారం మార్యదరపూర్వకంగా కలిసి పాడి రైతులకు వచ్చే రూ.4 లక్షలు ప్రభుత్వ పాల ప్రోత్సాహకం 4 కోట్ల 60 లక్షల రూ., గతంలో పెండింగ్ ఉన్న పాడి రైతుల ప్రోత్సాహకం కోటి 83 లక్షల రూ. టోకెన్లకు సంబంధించిన వినతిప్రతం అందజేశామని తెలిపారు. మంత్రి అనుకూలంగా స్పందించి త్వరలో నిధులు విడుదల చేస్తామని హామీ ఇచారు అని అన్నారు.

# అదృశ్యమైన వ్యక్తి శవమై తేలాడు

*మఠంపల్లి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



ఈనెల 6వ తేదిన మఠంపల్లి మండలకేంద్రంలోని దాబా వద్ద అదృశ్యమైన వ్యక్తి అదే దాబా వెనుక మురికి గుంతలో బుధవారం ఉదయం శవమై తేలాడు. వివరాలలోకి వెళితే ఆ ం ధ్రప్రదేశ్ రాష్ట్రం నర్స రావుపేట జిల్లా దాచేపల్లిమండలం సారంగపల్లి అగ్రహారం గ్రామానికి చెందిన గల్లా నతానియేల్ (26) తన స్నేహితులతో కలిసి 6వ తేదీన మట్టపల్లి బ్రిడ్జి మీదుగా మఠంపల్లికి వచా ్చరు. మఠంపల్లి వద్ద రాత్రి 10గంటల సమయంలో తనతో వచ్చిన వారు వెళ్లిపోగా దాబా వద్ద అదృశ్యమయ్యాడు. తన కుమారుడు ఇంటికి తిరిగి రాకపోవడంతో నతానియేల్ కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు 7వ తేది మంగళవారం మఠంపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సి ంగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. బుధవారం ఉదయం అదృశ్యమైన దాబా వెనుకభాగంలో మురికి గుంతలో శవమై కనిపించాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, తల్లిదం డ్రులు తమ కుమారుడి వెంట వచ్చిన వారే హత్య చేసి మురుగు గుంతలో పడేశారని పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నాకు దిగారు. పోలీసులు మృతదేహా న్ని హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మఠంపల్లి ఎస్ఐ ఇరుగు రవి తెలిపారు. పోస్ట్‌మార్టమ్ నివేదిక అనంతరం చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# నడి రోడ్డుపై వీరంగం వేసిన వారికి శిక్ష ఖరారు

*దామరచర్ల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

తప్ప తాగి నడిరోడ్డుపై నానా హంగామా చేసి ప్రయాణీకులను, గ్రామస్థులను ఇబ్బందులపాలు చేసిన ఆకతాయిలకు బుధవారం శిక్షలు ఖరారుచేస్తూ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.మాధవి తీర్పు వెలువరించారని కోరు ్టకానిస్టేబుల్ ఎల్.జానకిరాములు తెలిపారు. మండలంలోని బెట్టెతండకు చెందిన రమావత్ రాథోడ్, మాళోతు రమే ష్, అడావత్ రవి, ధరావత్ వినోద్‌లు 2017లో నార ్కట్‌పల్లి –అద్దంకి రహదారిపై నానా యాగీ చేస్తూ వాహనా లను నిలిపివేసి ప్రజలను ఇబ ్బందులకు గురిచేయడంతో అప్పటి ఎస్ఐ రామన్‌గౌడ్ నిందితులను అదుపులోకి తీసు కొని కోర్టుకు హాజరుపరిచారు. ఈ కేసులో వాదోపవాదాల అనంతరం నిందితులు ఒక్కొక్కరికి రూ.3వేల జరిమానా, లేని పక్షంలో ఒక నెల సాధారణ జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. చిన్న కేసు అయినప్పటికీ సాక్ష్యాధారాలను బలంగా నిరూపించడంలో చొరవ చూపిన కోర్టు కానిస్టేబుల్ జానకిరాములును ఎస్ఐ రవికుమార్, సిబ్బంది అభినందించారు.

# తొండలో కంటి వెలుగు విజయవంతం

*తిరుమలగిరి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామపంచాయితీలో కంటి వెలుగు కార్య క్రమం విజయవంతంగా పూర్తయిందని ఆ గ్రామ సర్పంచ్ నెమరుగొముల శాతవాహనరావు అన్నారు. గ్రామంలో మొత్తం ఓపి 1680 మందిని పరిశీలించగా 412 రీడింగ్ గ్లాస్‌లు ఇచ్చామన్నారు. 300 ప్రికరప్షన్ గ్లాసులు ఇవ ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి స్నేహలత, మెడికల్ ఆఫీసర్ వందన, కంటి వెలుగు ఆఫీసర్ సమతారాణి, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, ఏఎన్ఎం లలిత, రజిత, మాధవి, ఎల్లయ్య, ఆశాలు తదితరులు పాల్గొనా ్నరు.

# బైక్ దొంగలకు జైలు శిక్ష

*తిప్పర్తి,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

మోటార్‌సైకిల్ దొంగతనాలకు పాల్పడిన పలువురికి ప్రత్యేక మొబైల్ కోర్టు జడ్జి కీర్తి చంద్రికారెడ్డి 3నెలల సాధారణ జైలు శిక్ష విధించారు. ఈ కేసు విచారణ అధికారిగా ఎం.సత్యనారాయణ, వాస ప్రవీణ్‌కుమార్ ,కోర్టు కానిస్టేబుల్ ఓర్సు సైదులు వ్యవహరించారు. జైలు శిక్ష పడినవారిలో జంగం ప్రశాంత్‌గౌడ్(28), షేక్ ఫయాజ్(28), చాపల సజీవ్(25)లు ఉన్నారు.

# ప్రజా పోరాటాలు నిర్వహించడంలో సిపిఎం పార్టీ ముందుంటుంది

*తిరుమలగిరి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



ప్రజా సమస్యలను గుర్తించి వాటి సాధన కోసం పోరాటం చేయడంలో సిపిఎం పార్టీ ముందుంటుందని సిపిఎం పార్టీ జిల్లా కార ్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. బుదవారం తిరుమలగిరి మండలంలోని తాటి పాముల గ్రామంలో సిపిఎం పార్టీ అనుబంధ సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇంటింటా సిపిఎం కార్యక్రమా లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల వద్దకు తీసుకెళ్లి తెలుసుకొని వారి సమస్యల సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సాధించేంత వరకు సిపిఎం పోరాడుతుందన్నారు. రైతాంగ, ఉపాధి కూలీల, కార్మికుల, నిరుద్యోగ, అసంఘటితరంగ కార్మికుల సమస్య లన్నింటిపై సమగ్ర సర్వే చేసి సమస్యల పరిష్కారం కోసం తహసిల్దార్, కలెక్టర్ కార్యాలయాల ముందు ధరా ్నలు నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని చెప్పారు. గ్రామాలలో నిరు పేదలకు ఇండ్ల స్థలాలు, ఇం డ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, డబల్ బెడ్ రూంలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ప్రజా సమస్యలను గుర్తించి తుంగతుర్తి ప్రాంతంలో ఉన ్నటు వంటి సమస్యలపై ప్రజా పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్ ్టి జిల్లా కమిటి సభ్యులు బండి వెంకటరెడ్డి, బుర్రా శ్రీనివాస్, తండాల శంకర్‌రెడ్డి, పులు సు సత్యం, మండల కార్యదర్శి జి.ఉప్పలయ్య, మండల నాయకులు లక్ష్మి, యాదగిరి, సోమన్న, అ బ్రహాం, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గంలో ల్యాండ్, సాండ్ మాఫియా కొనసాగుతుంది

*తిరుమలగిరి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



తుంగతుర్తి నియోజకవర ్గంలోని ల్యాండ్, సాండ్ మాఫీయా కొనసాగుతుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో ల్యాండ్, సాండ్ మాఫియా సాగుతుంద న్నారు. రోజు లక్షలాది రూపాయల ఇసుకను తరలిస్తున్నారని, అధికార, ప్రతిపక్షాలు ఏకమయ్యాయని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే రూ.1100 కోట్ల ధాన ్యం కుంభకోణం సాగిందని ఆయన తెలిపారు. తిరుమలగిరి మండలంలో గుండెపురి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుంభకోణంలో ఒక అధికార పార్టీ నాయకుడు ఉన్నారని ఆయన ఆరోపించారు. ఒక వ్యక్తి ఈ కుంభకోణంలో లక్షలాది రూపాయలకు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డాడని ఆయన ఆ రోపించారు. నియోజకవర్గంలో అధికారపార్టీ, కాంగెస్ నాయకులు కుమ్మక్కు అయా ్యరని ఆరోపించారు. ఈ పూటకు ప్రశి ్నంచేది లేదన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్, అధికారపక్ష నాయకులు ఏకమై ఏ ఒక్కనాడు ప్రశ్నించలేదన్నారు. తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని మోత్కూరు రోడ్డులోగల భూ వివాదంలో అధికార, ప్రతిపక్షాలు కుమ్మక్కుయా ్యయని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో అబ్బగూడూరు, నాగారం, అర్వపల్లి మండలాల్లో రోజు వేలాది కొద్ది లారీల ఇసుక నడుస్తున్నా ఎవరు పెదవి విప్పడంలేదని అన్నారు. వీటన్నింటికీ నిదర్శనం అధికార, ప్రతిపక్షాలు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. ఈనెల 10నుండి 20వ తేది వరకు బిజెపి సమావేశాలను వియవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్ ్జ కడియం రామచంద్రయ్య, సాయిబాబా, దీన్‌దయాల్, యాదగిరి, కొండా సోమయ్య, చంద్రశేఖర్, మహేందర్, మల్లయ ్య, బంగారుస్వామి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవా ముసుగులో రౌడీలను పెంచి పోషిస్తున్న బిఎల్ఆర్

## - తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన దళిత సంఘాలు

*దామరచర్ల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



మిర్యాలగూడ నియోజకవర ్గంలో సామాజిక సేవ ముసుగు వేసుకొని తన రాజకీయ లబ్ధి కోసం రౌడీలను, గుండా లను తయారు చేసు ్తన్నారంటూ బిసి,ఎస్సీ,ఎస్టీ, మైనార్ ్టి సంఘాల నేతలు తీవ్రస్థాయిలో ద్వజమెత్తారు. బధవారం దామరచర్లలో ఏరా ్పటు చేసిన ఐక ్య సంఘాల వేదికలో మాట్లాడుతూ మిర్యాలగూడ వార్డు కౌన్సిలర్‌గా ఉన్న బి ఎల్ఆర్ ఎమ్మెల్యే సీటును ఆశిస్తూ పార్టీలో వర్గపోరుకు తెరలేపాడని టిఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు నేనావత్ కిషన్ నాయక్ అనా ్నరు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ సమావేశంలో హరిజన, గిరిజన కులానికి చెందిన ఆడోతు నాగునాయ క్, మాలోతు శివ, ఆలంపల్లి వసంత్‌కుమార్‌లపై తన అనుచరులతో దాడి చేయించడం అన్యాయమన్నారు. విద్యా ర్థి దశ నుంచి జిల్లా అధ్యక్షులుగా ఎదిగిన కేతావత్ శంకర్‌నాయక్ ఎదుగుదలను జీర్ణించుకోలేక అంగబలంతో తన వెంట తిప్పుకునే వారితో దాడి చేయించడం ఎంత వరకు సబబని అన్నారు. నియోజకవర్గంలో గెలుపోటములు ని ర్ణయించేది ఎసీ ్స, ఎస్టీ, బిసి కులాలే అని, వారి పట్ల అమానుషంగా ప్రవర్తించి ఓట్లకోసం ఏ మొఖ ం పెట్టుకొని వస్తారని ఎద్దేవా చేశారు. మరోసారి ఇలాంటి దాడులకు పాల్పడితే తగిన గుణపాఠం చెపుతామన్నారు. ఈ కార్య క్రమంలో టిఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు ఆనంద్, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆలంపల్లి వసంత్‌కుమార్, చందాల శంభయ్య, శివచరణ్, సుధాకర్, కృష్ణ, నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పండించే పంట లాభం తెచ్చిపెట్టాలి రైతు ధనవంతుడు కావాలి

## జడ్పిటీసీ మామిడి అనిత అంజయ్య

*పెన్‌పహాడ్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:*

ప్రత్యామ్నాయ పంట ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని జడ్పిటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో పతంజలి ఫుడ్స్ ఉద్యాన వన శాఖ వారి సహకారంతో ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆయిల్ పామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చు అన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పండించే పంట లాభం తెచ్చిపెట్టాలని రైతు ధనవంతుడు కావాలి అనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగుకు అధిక ప్రదాన్యత ఇస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అద్యక్షులు పొదిలా నాగార్జున, ఉద్యాన వనశాఖ అధికారి జగన్, రవీందర్‌రెడ్డి, మాలిగి రెడ్డి, కృష్ణరెడ్డి, సైదిరెడ్డి, మామిడి శ్రీనివాస్, షేక్ లతీఫ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ప్రమాదంలో మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్

బుగ్గారం,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన దూడ సంజన రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో రోడ్డు యాక్సిడెంట్‌లో చనిపోయింది.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల సుభాష్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,రూ.5 వేలు తక్షణ సహాయంగా అందించారు.సుభాష్ వెంట జిల్లా కార్యదర్శి పెద్దనవేని శంకర్,మండల ఉపాధ్యాక్షులు నగునూరి నర్సగౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు కొడిమ్యాల రాజన్న,ఉపాధ్యాక్షులు మసర్తి నర్సయ్య,నక్క శంకర్,పట్టణ యూత్ అధ్యక్షులు సికిరి అంజిత్‌కుమార్,నగునూరి వెంకన్న,బారతపు మహేష్,పొనకంటి కైలాసం,నగునూరి నర్సగౌడ్,దసర్తి పొసన్న,బల్జపెల్లి లాష్మన్న,తదితరులు పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### జూలపల్లి వైద్యాధికారి సంపత్‌రెడ్డి

ఎలిగేడు,ప్రభాతవార్త :

కుష్టి వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జూలపల్లి విద్యాధికారి సంపత్‌రెడ్డి అన్నారు. బుధవారం కుష్టి వ్యాధి అవగాహన పక్షయోత్సవాల్లో భాగంగా పెద్దాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించి కుష్టి వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. అనంతరం విద్యార్థుల ప్రతిజ్ఞ చేయించారు. కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించి సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిఎంవో ప్రకాష్‌రావు,ప్రిన్సిపాల్, ఎఎన్ఎం ఆశాలు పాల్గొన్నారు.



## ముస్త్యాలలో కంటి వెలుగు కార్యక్రమం

రామగిరి, ప్రభాతవార్త.



మండలంలోని ముస్త్యాల గ్రామ పంచాయతీలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం సర్పంచ్ రామగిరి లావణ్యతో కలిసి ఎంపిపి ఆరెల్లి దేవక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్, కార్యదర్శి పరుషురాం, నాయకులు ఆరెల్లి కొమురయ్య, బాసినేని సత్యనారాయణ రావు, వైద్య అధికారి ముస్త్యాల పిహెచ్‌సి కొలనస్, ముస్త్యాల వంశీక్రిష్ణ, అప్తో జె.స్వరూప, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు తిరుమల, జ్యోతి, రాజేశ్వరీ, లక్ష్మి తదితరులున్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌ల చిత్రపటాలకు క్షీరాభిషేకం

### - బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నేతలు

తంగళపల్లి, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌ల చిత్రపటాలకు తంగళపల్లి మండలం లోని టెక్స్‌టైల్ పార్కు కమాన్ ఆవరణలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ యూత్ జిల్లా నాయకుడు సిలివేరి చిరంజీవి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ బడ్జెట్‌లో అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ రంగానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం హర్షణీయమని పేర్కొన్నారు. ఉపాధిహామీకి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తే, రాష్ట్ర ప్రభుత్వం నిధులు పెంచి ఉపాధి కూలీలకు భరోసా కల్పించిం దన్నారు. దళితుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషిచేస్తున్నారని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి, సాగు, తాగు, బీసీలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించిన ముఖ్య మంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతినేని చంద్రరావు, కొక్కిల అంగరావు, పన్యాల శ్రీనివాస్‌రెడ్డి, అమర్ రావు, చెన్నమనేని రాజేశ్వర్ రావు, గుంటి మహేష్, శ్రీనివాస్, గుగ్గిళ్ల కృష్ణగౌడ్, శ్రవణ్, ఆంటోని, రాజు, సిలివేరి స్టెప్పి, ప్రవీణ్, మారం దేవయ్య, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన వినియోగదారుల హక్కుల సంస్థ బృందం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



రామగిరి మండలంలోని చందనాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపాలు ఉన్నాయని విద్యార్థులు వినియోగదారుల హక్కుల సంస్థ జిల్లా అధ్యక్షులు కొండ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేయగా, ఆయన బుధవారం స్కూల్‌ను సందర్శించారు. భోజనంలో నాణ్యత లోపించిందని, ఇక మీద ఇలాంటి జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయన వెంట సంస్థ కమిటీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కపాక సంపత్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సాయి, భాను చందర్, హైమత్, విద్యార్థుల తల్లిదండ్రులు ఎండి.అజిత్, పొన్నం శివ, ఎండి.జలీల్, కుమ్మరి సామి ఉన్నారు.

## మంత్రి కేటిఆర్ అండతో రెండు ఆలయాలను సుందరంగా నిర్మించుకుందాం

### - మల్లికార్జున స్వామి, బీరప్పల ఆలయ నిర్మాణాల కోసం స్థల పరిశీలన చేసిన జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్

తంగళపల్లి, ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలోని సర్దార్‌పూర్ గ్రామ గొల్ల, కురుమల ఆహ్వానం మేరకు వారితో కలిసి బుధవారం మల్లన్న, బీరప్పల ఆలయ నిర్మాణాల కోసం జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ స్థల పరిశీలన చేశారు. ఈ మేరకు ఈ ఆలయ నిర్మాణాల కోసం మంత్రి కేటిఆర్ నిధులు కేటాయించేలా చొరవ తీసుకోవాలని భాస్కర్‌ను గ్రామ గొల్ల, కురుమలు కోరారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ గొల్ల, కురుమల ఆరాధ్య దైవమైన మల్లన్న, బీరప్పల ఆలయ నిర్మాణాల విషయాన్ని మంత్రి కేటిఆర్ దృష్టికి తీసుకుపోయి నిధులు మంజూరు అయ్యేలా కృషిచేస్తానని వారికి హామీ ఇచ్చారు. గొల్ల, కురుమలు ఐక్యతతో ఉండి రెండు ఆలయాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ ఆలయ నిర్మాణాల కోసం తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు జూపల్లి శ్రీనాథ్‌రావు, దేవేందర్‌రావు, అగ్గి రాములు, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు బండ నరసయ్య యాదవ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు జెగ్గాని మల్లేశం యాదవ్, స్థానిక గొల్ల, కురుమలు తదితరులు ఉన్నారు.

## మృతురాలి దాన సంస్కారానికి ఆర్థిక సహాయం

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని చేగుర్తి సంపత్ తల్లి అనారోగ్యంతో మృతి చెందడంతో నిరుపేద కుటుంబం కావడంతో స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న కెసిఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ వెంటనే స్పందించి మృతురాలి అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి చాతర్ల కాంతయ్య,మండల ప్రధాన కార్యదర్శి అమరగోని శ్రీనివాస్,గడ్డం శ్రీనివాస్,కొక్కుల రాజమౌళిలు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్‌లో యువకుడు దారుణ హత్య

చందుర్తి, ప్రభాతవార్త :





చందుర్తి మండలం రుద్రంగి గ్రామానికి చెందిన రాణవేని గణేష్(28) అనే యువకుడు నర్సింగాపూర్ గ్రామంలో బుధవారం తెల్లవారుజామున దారుణ హత్యకు గురయ్యాడు. రుద్రంగి మండల కేంద్రానికి చెందిన గణేష్ భార్య స్వప్న అమ్మమ్మ ఊరు నర్సింగాపూర్‌కు కావడంతో అక్కడికి వచ్చారు. భార్యభర్తల మధ్య తరచూ వివాదాలు జరగడంతో కోపోద్రిక్తులైన భారయ స్వప్న కుటుంబ సభ్యులతో కలిసి గొడ్డలితో దారుణంగా హత్య చేశారు. గణేష్‌కు వట్టెమలు గ్రామానికి చెందిన స్వప్నతో వివాహమైంది. తరచూ కుటుంబంలో గొడవలు కావడంతో స్వప్న వేములవాడ గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో గణేష్‌పై ఫిర్యాదు చేసింది. స్వప్న అమ్మమ్మ గ్రామం నర్సింగాపూర్ కావడంతో అక్కడ ఉండడంతో మంగళవారం రాత్రి గణేష్ నర్సింగాపూర్ గ్రామానికి వచ్చాడు. ఇంట్లో గొడవ జరగడంతో స్వప్న కుటుంబ సభ్యులు గణేష్ కంట్లో కారం పొడి చల్లి గొడ్డలితో అతి దారుణంగా నరికి చంపారు. బుధవారం తెల్లవారుజామున ఈ హత్య జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. నర్సింగాపూర్ గ్రామంలో తరచూ హత్యలు జరగడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. మృతుడు గణేష్‌కు 18 నెలలు కుమారుడు ఉన్నారు. ప్రస్తుతం గణేష్ భార్య గర్భిణీ. మృతుడి తండ్రి చంద్రం అనుమానితులపై చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని డిఎస్పి నాగేంద్రచారి, చందుర్తి సీఐ కిరణ్ కుమార్, ఎస్ఐ రమేష్ సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నిందితులు పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయినట్లు సమాచారం.

# కంటివెలుగును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**తిప్పర్తి,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ జెడ్పి ఫ్లోర్ లీడర్,తిప్పర్తి జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి , తిప్పర్తి ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి లింగారావు అన్నారు.తిప్పర్తి మండలంలోని సర్వారం గ్రామంలో మంగళవారం మండల వైద్యాధికారి అనూష, గ్రామ సర్పంచ్ పుల్లబట్ల ప్రవీణ్‌కుమార్‌తో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో అంధత్వానికి గురైన అన్ని ప్రాంతాల ప్రజలకు వారుఎక్కడ ఉన్నా ,ఎం చేస్తున్నా ,ఏ కంటి సమస్య ఉన్నవారైనా నివారణ మార్గాలను అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యం ఖర్చులేకుండా అందుబాటులోకి



తేవడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో ప్రజలందరికి కంటివైద్యం అందుబాటులోకి తీసుకురావడానికి కంటి వెలుగు ద్వారా ఉచిత



కంటి వైద్య శిభిరాలను ఏర్పాటుచేయడం జరుగుతుందని,కంటి సమస్యలు ఉన్నవారు కంటివెలుగు శిభిరంలోఉచిత కంటి పరీక్షలు చేయించుకుని, కంటివెలుగను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిదంగా గ్రామంలో గతంలో సర్వారం నుంచి బుసిరెడ్డిగూడెం వరకు అభివృద్ధి పనులను పరిశీలించారు.నూతనంగా ఏర్పాటైన గ్రామ పంచాయితి భవన రహదారికి సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో తిప్పర్తి రైతు బంధు అధ్యక్షులు ముత్తినేని శ్యాంసుందర్,సర్పంచ్ రొట్టెల రమేష్, మర్రిగూడెం సర్పంచ్ పోకల సతీష్, మాజి సర్పంచ్ జాకటి మోష, ఉప సర్పంచ్ దారం మల్ల సైదులు, పంచాయితీ కార్యదర్శి సంతోషి, మర్రి వెంకయ్య,సింగం పోల రాజు,గంట శంకర్, నలపరాజు శ్రీనివాస్, చంద్రశేఖర్, వెంకన్న, కోటయ్య, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యం

## మాజి ఎమ్మెల్యే బాలునాయక్

**చందంపేట,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:**


కాంగ్రెస్ పార్టీ అఅధికారంలోకి వస్తేనే నిరుపేదలు అభివృద్ధి చెందుతారని మాజి శాసన సభ్యులు బాలు నాయక్ అన్నారు.బుధవారం చందంపేట మండలంలోని తెల్దేవరపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మిఅమ్మవారి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హాథ్‌సే హాథ్ జోడో యాత్ర ప్రారంభించారు.పిసిసి మెంబర్ పిఏసిఎస్ చిత్రాయల సొసైటీ చైర్మన్ జాలె నరసింహారెడ్డి ,గిరిజన ఆదివాసం కోఆర్డినేటర్ కిషన్ నాయక్, పిసిసి నెంబర్ కేతావత్ బిల్యానాయక్, డాక్టర్ రవి నాయక్ నాయకులను శాలువాలతో ప్రత్యేకంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే నిరుపేదలు అభివృద్ధి చెందుతారని అన్నారు. తెల్దేవరపల్లి, పాత తెల్దేవరపల్లి,నక్కలగండి తదితర గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజల సమస్యల పరిష్కారంకోసమే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని తెలిపారు. నక్కలగండి ప్రాజెక్టుకింద ముంపునకు గురయిన రైతులకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పటివరకు నష్టపరిహారం అందించలేదని,ఇచ్చిన మాట ప్రకారం ప్రాజెక్టులు పూర్తి చేయలేదని ఆరోపించారు.నక్కలగండి ప్రాజెక్ట కుర్చివేసుకుని కూర్చుని పనులు పూర్తిచేస్తానని చెప్పిన మాట కెసిఆర్ మర్చిపోయారని ,కుర్చి ఎక్కారుగాని ప్రాజెక్టు పూర్తి చేయలేదని ఎద్దేవా చేశారు. ప్రాజెక్టుల పేరుతో కోట్ల రూపాయలు సంపాదించిన సిఎం రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బిసి,బైనార్టీవర్గాల ప్రయోజనాలను కాలరాస్తున్నారని



ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రతి నిరుపేదకు న్యాయం జరిగిందని, మళ్లీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని వారు అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకులు చేసింది ఏమిలేదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పార్వతి చందు నాయక్, హరికృష్ణ,పాపా నాయక్, లక్పతి , శంకర్, సాదిక్, గిరిజైపాల్, బాద్య,సుభాష్‌నాయక్, పాండు,హేమ్లాగ్యామి, రెడ్యా, జగన్నాథ్,వెంక ట్రాం,శ్రీను, కృష్ణ, చంద్రయ్య,ఆంజనేయులు, పెద్దయ్య, సంధ్య, మోతిలాల్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు ,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :**



ఆత్మకూరు (ఎం) మండల కేంద్రానికి చెందిన జిల్లాల ఉదయ్‌శ్రీ, ఎలిమినేటి పావని, మేకల మమత, మహ్మద్ నీహాలకు కళ్యాణలక్ష్మి చెక్కులను బుధవారం సర్పంచ్ జెన్నాయికోడె నగేష్ పంపిణీ చేశారు. కళ్యాణలక్ష్మి పేద ప్రజలకు అండగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి జయంత్, నాయకులు నోముల వెంకట్‌రెడ్డి, రంగస్వామి, ఎం.డీ జమాల్, ఎం.డీ హమీద్, సురేష్‌రెడ్డి, తవిటి ఉదయ్ ఉన్నారు

## నేడు ఇసుక డంప్ వేలం

**ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :**



మండలంలోని బిక్కేరు వాగు నుండి అక్రమంగా తరలించిన ఇసుకడంప్‌ను నేడు మండల తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో వేలం పాట వేయనున్నట్లు తహసిల్దార్ ఎం.జయమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రం మధిర గ్రామం, కామునిగూడెంకు చెందిన మాధమైసయ్య, మాధ శ్రీరాములు, మాధ ఉపేదర్ 21 ట్రిప్పుల ఇసుకను వేలం వేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీపీ

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారంఎంపీటీసీపలుగుల నవీన్‌కుమార్ మధ్యాహ్న భోజన పథకం నిర్వాహణను పరిశీలించారు. భోజనం మెనూ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ డొంకెన మల్లేష్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గోనే జహంగీర్, నాయకులు మద్దూరిమల్లేష్, ప్రధానోపాధ్యాయులు మల్లేశం, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## హాథ్‌సే హాథ్ జోడో పాదయాత్ర

**కొండమల్లేపల్లి,8ఫిబ్రవరి, ప్రభాతవార్త:**



మాజి ఎమ్మెల్యే ,పిసిసి ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలునాయక్ బుధవారం చేపట్టిన హాథ్ హాథ్ జోడో పాద యాత్రలో భాగంగా వారికి మద్దతుగా కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 10వాహనాలలో 60మందికిపైగా కార్యకర్తలతో బయలుదేరి చందంపేట మండల పరిధిలోగల తెల్దేవర్‌పల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారిని దర్శించుకుని నినాదాలతో పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యకమ్రంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు రామావత్ జగన్‌నాయక్, సుమలత బాస్కర్,ఉప సర్పంచులు మూడావత్ మంగ్యానాయక్, యేకుల సురేష్, కిషన్,జైల్‌సింగ్, మాజి సర్పంచ్ కొర్ర లాల్‌సింగ్, సదానంద్, రమేష్, విజయ్, రవినాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్దిశెట్టి మహేందర్,చేపూరి కార్తీక్, అంజి, రవినాయక్, సేవానాయక్, ఖదీర్,నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు తన వంతు సహాకారం అందజేసిన కుమార్

**అడ్డగూడూరు, ప్రభాతవార్త :**

అడ్డగూడూరు మండలం పరిధిలోని చౌళ్ళరామారం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నందున పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాగాని యాదగిరి ఎవరైనా దాతలు ముందుకు వచ్చి విద్యా వాలంటరీలకు ప్రతి నెల జీతం ఇచ్చేలా దాతలు సహకరించాలని కోరారు. గ్రామానికి చెందిన కమ్మంపాటి కుమార్ హామీ ఇవ్వడంతో బుధవారం విద్య వాలంటర్‌ల నియమించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, విద్యార్థులు కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కంటి వెలుగు ప్రారంభించిన ఎంపీపీ

**అడ్డగూడూరు, ప్రభాతవార్త :**



మండలంలోని చిన్న పడిశాల గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ దర్శనాల అంజయ్య ప్రారంభించి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలలోప్రధానమైనది జడ్పీటీసీ శ్రీరాములు జ్యోతి, అయోధ్య, స్థానిక సర్పంచ్ కొప్పుల సోమిరెడ్డి, ఎంపీడీవో చంద్రమౌళి, వైద్యాధికారి డా.ఎలిజాల ప్రవీన్‌కుమార్, వైద్య సిబ్బంది, పాల్గొని గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించారు.

## పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిభిరం

గుండాల, ప్రభాతవార్త :



మండలంలోని పెద్ద పడిశాల గ్రామంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 85 పశువులకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. దూడలకు వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని గుండాల మండల పశువైద్యాధికారి డా.ప్రత్యూష తెలిపారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ రావుల మల్లేష్, సుద్దాల పశువైద్యాధికారి డా.యాకూబ్, ఉపసర్పంచ్ బందెల ప్రమోద్,పశువైద్య సిబ్బంది వీ.ఏ.రాజు,గోపాలమిత్రలు, గోవింద్, సోమశేఖర్,రైతులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం

గుండాల, ప్రభాతవార్త :



మండలం కేంద్రంలోని ఇటీవల మృతిచెందిన బండి మహేష్ కుటుంబానికి బిజేపీ రాష్ట్ర నాయకులు వట్టిపల్లిశ్రీనివాస్‌గౌడ్‌కు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరాఠీ బీరప్ప, జిల్లా ఉపాధ్యక్షులు మండల ఇంచార్జ భయ్యాని చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేష్, ఉపాధ్యక్షులు శేఖర్, ఆలేరు అసెంబ్లీ బీజేవైఎం కో.కన్వీనర్ విజయ్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు దివాకర్‌రెడ్డి, క్యాదర్శి నర్సింహా, కిసాన్ మోర్చా యాదిరెడ్డి, నాగిరెడ్డి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.


## 10న వాహనాల వేలం పాట

డిండి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఈనెల 10వ తేదీనప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ నల్గొండ గారి ఆధ్వర్యంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ దేవరకొండ నందు వివిధ కేసులలో సీజ్ చేయబడిన ద్వి,నాలుగు చక్రాలను వాహనాలకు వేలంపాట వేయనున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ ఇన్‌స్పెక్టర్ జి.వెంకటేష్ తెలిపారు. ఆసక్తి కలిగి వాహన వేలంపాట యందు పాల్గొను వారు ఉదయం 08:00 గంటలకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ దేవరకొండ యందు ద్విచక్ర వాహనాలకు రూ.10వేలు, నాలుగు చక్రాల వాహనాలకు రూ.30వేలు డిపాజిట్ చేసి తమ పేరును నమోదు చేయించుకోవాలని సూచించారు.ఇట్టి వాహన వేలంపాట యందు ఎలాంటి వాహనం కొనని ఎడల మీ యొక్క డిపాజిట్ తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున ఇట్టి వాహన వేలంపాట యందు పాల్గొనుటకు ఆసక్తి గల సభ్యులు ఈనెల 10న ఉదయం 8గంటలకు తమ పేరును నమోదు చేయించుకోవాలని సూచించారు.

## జెఈఈలో కోల్‌తండా విద్యార్థి ప్రతిభ

డిండి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



సోమవారం వెలువడిన జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్(మెయిన్) ఫలితాల్లో డిండి మండలంలోని నగారాదుబ్బ(కోల్‌తండా)కు చెందిన విద్యార్థి సపావట్ అనిల్ ఆలిండియా స్థాయిలో 98.15 పర్సంటేజ్‌ను సాధించారు. ఇందుకు సంబంధించిన వివరాలను అధ్యాపకులు, మండలకేంద్రానికి చెందిన కాసం కార్తీక్ వెల్లడిస్తూ అనిల్ ఆకాష్ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. విద్యార్థి మంచి ప్రతిభను కనబర్చి మంచి ర్యాంకు సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా మండల విద్యార్థి జాతీయస్థాయిలో ర్యాంకు సాధించడంపై బిఆర్‌ఎస్‌వి మండలశాఖ అధ్యక్షులు గుర్రం సురేష్ అభినందించారు.

## బిజేపీని సంస్థాగతంగాబలం చేయాలి

గుండాల, ప్రభాతవార్త :



బిజేపీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని శక్తి కేంద్ర ఇంచార్జ్ కేసురెడ్డి రాజేశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు మరాఠీ బీరప్ప అద్యక్షతన శక్తి కేంద్రాల ఇంచార్జ్‌ల మీటింగ్ జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మీటింగుల్లో జిల్లా ఉపాధ్యక్షులు, మండల ఇంచార్జ్ బయ్యాని చంద్రశేఖర్ పాల్గొని ఈ కార్నర్ మీటింగులలో ప్రజలందరూ పాల్గొనేలా చేసి సభలను విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేష్, ఉపాధ్యక్షులు శేఖర్, ఆలేరు అసెంబ్లీ బిజేవైఎం కో.కన్వీనర్ విజయ్‌రెడ్డి, బిజేవైఎం మండల అద్యక్షులు వివాకర్‌రెడ్డి, కార్యదర్శి నర్సింహా, కిసాన్ మోర్చా యాదిరెడ్డి, నాగిరెడ్డి, బాలయ్య, శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు, బూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం నాయకుల ముందస్తు అరెస్టు

డిండి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



యాదవుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జాతీయ యాదవ్ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములుయాదవ్ ఛలో అసెంబ్లీకి పిలుపునిచ్చిన నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న డిండి యాదవులను పోలీసులు ముదస్తు అరెస్టు చేశారు. ఈసందరర్భంగా శ్రీ దయానంద లింగమయ్య స్వామి యాదవ సంఘం అధ్యక్షుడు భయ్యా మల్లయ్య మాట్లాడుతూ తెలంగాణలో 20 శాతం ఉన్న యాదవులకు యాదవ కార్పొరేషన్ తో పాటు, ఎత్తివేసిన ఎస్‌ఎస్టీపి రిజర్వేషన్లు ఈ బడ్జెట్ సమావేశంలో కల్పించాలని కోరారు. ప్రభుత్వం తమను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభించాలని డిమాండ్ చేస్తే తెలంగాణ ప్రభుత్వం తమను పట్టించుకోలేదని,యాదవుల ఓట్లు కావాలి కాని వారి డిమాండ్లు మాత్రం ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు.ఈకార్యక్రమంలో యాదవ సంఘం ఉపాధ్యక్షులు నోముల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి వసంత శేఖర్‌యాదవ్, మండల ఉపాధ్యక్షులు మడమోనిరంజన్ యాదవ్, వావిళ్ళ అంజియాదవ్, జబ్బు విజయ్‌యాదవ్ పాల్గొన్నారు.

## చేనేత యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా సురేష్

డిండి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



జాతీయ చేనేత ఐక్యవేదిక జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులుగా డిండి మండకేంద్రానికి చెందిన గుర్రం సురేష్‌ను నియమిస్తూ జాతీయ చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు తిరందాసు వేణుగోపాలరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గుర్రం సురేష్ మాట్లాడుతూ జిల్లాలోని చేనేత కుటుంబాలకు చెందిన యువతను సమీకరించి, చేనేత కార్మికులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన సంఘం జిల్లా అధ్యక్షులు తిరుందాసు వేణుగోపాలరావుకు, ఇతర కార్యవర్గానికి, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దాడికేసులో నలుగురిపై కేసు నమోదు

డిండి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

డిండి మండలంలోని ఎర్రారం గ్రామానికి చెందిన వడ్లకొండ జంగయ్యపై దాడిచేసిన కేసులో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు డిండి ఎస్ఐ సురేష్ తెలిపారు.ఈమేరకు బాధితుడు అందించిన ఫిర్యాదు ప్రకారం ఎర్రారం గ్రామానికి చెందిన మావిళ్ల చిన్న జంగయ్య, మావిల్ల పెద్ద మల్లయ్యల మధ్య భూతగాదాలు ఉన్నాయి. అయితే ఆ భూవివాదం నేపథ్యంలో పెద్ద మనిషిగా వ్యవహరిస్తున్న వడ్లకొండ జంగయ్యపై చిన్న ఇద్దయ్య, జల్లల అనిల్, జల్లల మల్లయ్య, టేకులపల్లి ప్రవీణ్‌లు దాడిచేశారన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సురేష్ వివరించారు.

## పశువులకు ముమ్మరంగా టీకాలు

కట్టంగూర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



రైతుల కొరకు ప్రభుత్వం ఏర్పాటుచేసే పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బీక్యానాయక్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చెర్వుఅన్నారంలో లేగదూడలకు సెల్లాసిస్ టీకాలను అందించడంతోపాటు ఉచిత పశువైద్య గర్భకోశ వ్యాధి నివారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా 35 లేగదూడలకు పరీక్షలను నిర్వహించి చికిత్స చేపట్టారు. 68 లేగదూడలకు ప్రభుత్వం అందించే ఉచిత బ్రుసెల్లాసిస్ టీకాలు వేశారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి ఎడ్లపద్మపెద్దరాములు, గ్రామస్తులు నర్సింహారెడ్డి, శేఖర్‌రెడ్డి, నర్సిరెడ్డి, అంతిరెడ్డి, గోపాల మిత్ర చెరుకు శ్రీనివాస్, సిబ్బంది సంజయ్, సైదులు పాల్గొన్నారు.

## మహిళా అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

ఈనెల 8న మహిళా దినోత్సవం సందర్భంగా సామాజిక, ఆర్థిక సాధికారత రంగాలలో అసాధారణ పరిస్థితుల్లో విశేష కృషి చేసిన మహిళలకు జాతీయ అవార్డు ప్రధానము చేయుటకు శ్రీయుత సంయుక్త సంచాలకులు, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆదేశముల ప్రకారము నల్లగొండ జిల్లా మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా మహిళా,శిశు సంక్షేమశాఖాధికారి సి.సుభద్ర బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు ఈనెల 20వ తేదీలోపు టిజిఎస్‌ఆర్‌సిడబ్ల్యూఎట్‌దరేట్‌జిమేయిల్.కామ్ ద్వారాగానీ, నేరుగా కమిషనర్ కార్యాలయము, మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ, హైదరాబాద్ నందు సమర్పించవలసినదిగా కోరారు.

## మృతుని కుటుంబానికి దైద ఆర్థిక సహాయం

నకిరేకల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన యనమల్ల రాము మృతదేహాన్ని బుధవారం టిపిసిసి నాయకులు దైద రవీందర్ సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా రాము మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, చెనగోని రాజశేఖర్‌గౌడ్, ఎం.డి.యూసూఫ్, వంటెపాక నక్షత్, వంటెపాక సతీష్ పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ సుంకిశాల ముత్యాలమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

పెద్దవూర, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):
పెద్దవూర మండలం పర్వేదుల గ్రామ శివారులో పొట్టితండా గ్రామపంచాయతీ తంగేళ్లతండాలో వెలసిన శ్రీశ్రీ సుంకిశాలముత్యాలమ్మ జాతరకు విచ్చేసి అమ్మవారి పూజలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర ఎంపిపి చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, తిరుమలగిరిసాగర్ ఎంపిపి అంగోత్ భగవాన్‌నాయక్, సీనియర్ నాయకులు మేరెడ్డి జైపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రజింత్‌యాదవ్, తిరుమలగిరిసాగర్ వైస్ ఎంపిపి దిలీప్‌రెడ్డి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, నిడమనూర్ రైతుబంధు సమితి అధ్యక్షులు అంకతి వెంకటరమణ, ఆలయ పూజారి బాణావత్ హాము(బావోజీ), జిల్లా నాయకులు రమావత్ రవినాయక్, బాణావత్ శ్రీనునాయక్, ఎల్లయయాదవ్, కుంటిగొర్ల రాజశేఖర్, శ్రవణ్‌కుమార్, బాణావత్ చందు, శంకర్, దేవ్‌సింగ్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా బెజవాడ అనిల్‌గౌడ్

పెద్దవూర, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):



బీసీ విద్యార్థి సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఉట్లపల్లి గ్రామానికి చెందిన బెజవాడ అనిల్‌గౌడ్‌ను నియమిస్తున్నట్లు బీసీ యువజన సంఘం జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు వెంకట్, నియోజకవర్గ అధ్యక్షులు మోర మధుయాదవ్ తెలిపారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికై ఉద్యమించాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు కేటాయించిన బడ్జెట్ పూర్తిగా బీసీ వ్యతిరేక బడ్జెట్ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మంజుల రామదాసు, విద్యార్థి, యువజన సంఘం నాయకులు మేకల శివకుమార్‌యాదవ్, బాలగోని అరవింద్‌గౌడ్, కె.విజయ్, పండు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు చిక్కిన 34 మంది మైనర్ డ్రైవర్లు

## కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చిన ఇచ్చిన సీఐ శ్రీనివాస్

దేవరకొండ, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త):
శాంతి భద్రతలను పరిరక్షించడంతో పాటు ప్రజలకు రక్షణ కల్పించడమే తమ బాధ్యతని సీఐ శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆదేశాల మేరకు దేవరకొండ పట్టణంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘించిన ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 34 మంది మైనర్ డ్రైవర్లను పట్టుకున్నారు. తనఖీల్లో పట్టుబడ్డ మైనర్ల కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు, సంరక్షకులను పిలిపించి ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు. నిర్ణీత వయసు లేకుండానే వాహనాలను అతి వేగంతో



నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనాలు తల్లిదండ్రులు పిల్లల చేతికిచ్చి బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారని సీఐ



అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని పిల్లలు వాహనాల డ్రైవింగ్‌లో తప్పిదాలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంది తల్లిదండ్రులేనని ఆయన హితవు చెప్పారు. వారు నడిపే వాహనాల వల్ల ప్రమాదానికి గురైతే ఆసుపత్రుల పాలవుతారని, ఎదుటివారిని ప్రమాదానికి గురి చేస్తే జైలు పాలవుతారని, కొన్నిసార్లు డ్రైవింగ్ చేస్తున్న పిల్లలకు గాని, వీరి వల్ల ఎదుటి వారికి గాని మరణాలు కూడా సంబవించవచ్చని సీఐ తెలిపారు. పట్టుబడిన మైనర్లకు మోటార్ వాహనాల నిబంధనాల చట్టం ప్రకారం సీఐ ఫైన్ చేశారు. వివిధ కారణాల వలన సరిగ్గా లేని నెంబర్ పేట్లను సరి చూసుకోవాలని నెంబర్ ప్లేట్లు బిగించుకోవాలని లేనిచో మోటార్ వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వివరించారు. తమ పిల్లలకు వాహనాలు ఇవ్వబోమని మాట తీసుకున్న సీఐ బైకులను, పిల్లలను వారికి అప్పగించారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ దరించాలని సూచించారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నిత్యావరస సరుకుల అందజేత

చిట్యాలరూరల్, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త):



క్షీణత వ్యాదితో బాదపడుతున్న వ్యక్తికి తోచిన విధంగా సహాయం అందించి ఫౌండేషన్ మానవత్వాన్ని చాటుకున్నారు. చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన జనపాల గోపాల్ గత కొంత కాలంగా కండరాల క్షీణత వ్యాదితో బాదపడుతున్నాడు. విషయం తెలుసుకున్న వైఆర్పీ ఫౌండేషన్ చైర్మన్ ఎలిశాల రవిప్రసాద్ బుధవారం ఫౌండేషన్ జిల్లా ఆర్గనైజర్ యామ దయాకర్ ద్వారా గోపాల్ కుటుంబానికి మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి ఉమాశంకర్, మండల యువజన సంఘం అధ్యక్షులు కలకుంట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## వట్టిపల్లి సిద్దిరాజు సిల్వర్ జూబ్లీ వివాహ వార్షికోత్సవం వేడుకలు



ఆలేరుటౌన్, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త):
ఆలేరు పురపాలక సంఘం 6వ వార్డు బహదూర్ పేటకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వట్టిపల్లి సిద్దిరాజు దంపతుల 25వ వివాహ వార్షికోత్సవం వేడుకలు క్రిష్ణారెడ్డి కాలనీ తన నివాసంలో బాణసంచాలు పేల్చి దంపతులను గజమాలతో సత్కరించి కేక్ కట్ చేసి అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, కుండే సంపత్, వట్టిపల్లి శ్రీనివాస్, జెట్టా బాలనర్సయ్య, వస్పరి బాలయ్య, దొంతుల ఎల్లేష్, కుళ్ల వెంకటేశ్, పల్లె మహేష్, కుళ్ల శ్రీశైలం, వస్పరి సంపత్, ఇక్కిరి శ్రీను, వట్టిపల్లి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు చిరిగిరి విద్యాసాగర్, కుల్ల సిద్దులు, నర్సింహులు, అంగడి ఆంజనేయులు, అరె పాండు, శ్రవణ్, నరేందర్‌రెడ్డి, వట్టిపల్లి వినయ్, శ్రీధర్, శేఖర్, అజయ్, చిన్న వెంకటేశ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని యువకుడు మృతి అంత్యక్రియలు నిర్వహించిన తల్లి


మోతె, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త):



ఉరేసుకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండల తెలిసిన విబలాపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిసిన వివరాల ప్రకారం ఉప్పుల వెంకటేశ్వర్లు 36 వ్యవసాయ బావి వద్దకు వెళ్లి మోటర్ పెట్టి వచ్చి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకున్నట్లు తెలిపారు. అతనికి వివాహం జరిగింది. వివాహం జరిగిన కొద్ది రోజుల తర్వాత ఇరువురు విడాకులు తీసుకున్నారు. అప్పటినుంచి అతని మానసిక స్థితి బాగాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. చిన్న వయసులోనే తండ్రి మృతి చెందాడు. మృతుడు ఎంఏ బీఈడీ చేశారు. మృతుడిని తల్లి అంత్యక్రియలు చేయడంతో చూసిన ప్రతి ఒక్కరు కన్నీరు పెట్టారు.

## ట్రాన్స్‌కో ఏఈగా శాంతి బాధ్యతలు స్వీకరణ

మోతె, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త):



మండల ట్రాన్స్ కోఏఈగా శాంతి బుధవారం మండలంలో బాధ్యతలు స్వీకరించారు. మునగాలలో పనిచేస్తున్న శాంతి బదిలీపై మోతెకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఇంచార్జి శ్రీనివాస్‌రెడ్డి బదిలీపై వెళ్లారు.

## గురు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్నాక్స్ పంపిణీ

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):

హిల్‌కాలనీలోని హైస్కూల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు గురు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం స్నాక్స్ పంపిణీ చేయడం జరిగింది. గురు వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఉదయ్‌శ్రీ మాట్లాడుతూ చదువుకుంటున్న పేద విద్యార్థులకు ప్రతి రోజు వారం రోజుల పాటు స్నాక్స్ పంపిణీ చేస్తామని తెలిపారు. సొసైటీ ద్వారా విద్యార్థులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తి రిమాండ్

తిప్పర్తి,8ఫిబ్రవరి,(ప్రభాతవార్త):

మండలంలోని గోదావరి గూడ గ్రామానికి చెందిన ఒక మహిళను అదే గ్రామానికి చెందిన గంగయ్య అనే వ్యక్తి తరచూ వేధింపులకు గురిచేస్తున్నాడు. కాగా ఈ నెల 5న మహిళ భర్త ఇంటిలో లేని సమయంలో తన కూతురితో ఉండగా బాధితురాలి ఇంటిలోకి ప్రవేశించి లైంగికంగా బలవంతం చేశాడని సదరు మహిళ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ,దీనిపై కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు పంపినట్లు తిప్పర్తి ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

## 10న ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలంపాట

దేవరకొండ, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త):

దేవరకొండ ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయం వద్ద ఈ నెల 10న వాహనాల వేలంపాట నిర్వహిస్తున్నట్లు దేవరకొండ ఎక్సైజ్ సీఐ వెంకటేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల వివిధ నేరాలలో పట్టుబడిన ద్విచక్ర వాహనాల వేలంపాటను శుక్రవారం ఉదయం 8 గంటలకు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ వేలం పాటలో పాల్గొని ఆసక్తిగల వ్యక్తులు దేవరకొండ పట్టణంలో ఉన్న ఎక్సైజ్ స్టేషన్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

## కళ్యాణ లక్ష్మీ పథకం పేదలకు వరం

### ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త):



తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మీ పథకం పేదలకు వరంగా మారిందని ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేరేడు గొమ్ము మండలానికి చెందిన 5 మంది లబ్ధిదారులకు రూ. 5 లక్షల విలువగల చెక్కులను, చీరలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం పేదలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే గొప్ప పథకాలు అన్ని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు కళ్యాణలక్ష్మీ, షాదీ ముభారక్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. బొడ్డుపల్లికృష్ణ, కుంబం నరేష్, కేతావత్ జవహార్, లాల్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎఫ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణి

తిర్యాని,(ప్రభాతవార్త):

తిర్యాని మండలం లోని పంగిడి మాదర పంచా యితీలోని సల్పల గూడ గ్రామంలో జరిగిన అగ్ని ప్రమా దంలో సర్వం కోల్పోయిన బాధితులకు సిపిఎఫ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ ప్రమాదం జరిగిందని తెలుసుకున్న తాము బాధిత కుటుంబాలను పరామర్శించడం జరిగిందన్నారు. ఒక్కొక్క కుటుంబా నికి రెండు వారాలకు సరిపడే నిత్యవసర సరుకులను అలాగే దుప్పట్లను, వంటపాత్రలను పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఎఫ్ ప్రోగ్రాం అధికారి చంద్రకాంత్, సీనియర్ ప్రోగ్రా కోఆర్డి నేటర్ కుమార్, కోఆర్డినేటర్లు కవిత, అనిల్, మహేందర్, కైలాష్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

రాజాపేట, (ప్రభాతవార్త :

రాజాపేట ప్రభుత్వఆసుపత్రి సేవ నిర్వహణలో జాతీయ స్థాయిలో ఉత్తమ ఆసుపత్రిగా గుర్తింపు పొందిన సందర్భంగా బుధవారం రాజాపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్లకు అందుబాటులో ఉన్న ఉద్యోగులు సిబ్బందికి చేనేత శాలువాతో ఘనంగా సత్కరించారు. డాక్టర్




భరత్‌కుమార్, డాక్టర్‌సుప్రియ ఇతరులను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. రాజాపేట మండల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి సేవలను అందిస్తూ ప్రజలకు



మరింత నమ్మకం కలిగించడం సంతోషకరమైన విషయమని వారు అన్నారు. జాతీయ స్థాయి గుర్తింపు అందరి కృషితో వచ్చిందని ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా జర్నలిస్టులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పెంట రమేష్, అధ్యక్షులు ఉప్పల రమేష్, ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్య, ప్రెస్ ఫోటోగ్రాఫర్ బిర్రు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి గొట్టి పాముల నర్సింహులు, కోశాధికారి కనకుంట్ల శేఖర్, కార్యదర్శి భూపతి శ్రీను, సంయుక్త కార్యదర్శులు చిన్నం బాలరాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మదర్ డైరీసమస్యలను మంత్రికి వివరించిన గొంగిడి సునీత

యాదగిరిగుట్ట , (ప్రభాతవార్త :



అసెంబ్లీ సమావేశ సమయంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డితోకలిసి బుధవారం రాష్ట్ర పశుసంర్ధక శాఖ మంత్రితలసాని శ్రీనివాస్‌యాదవ్‌ని కలిసి మదర్ డైరీ యొక్క సమస్యలను నార్మల్ మదర్ డైరీ చైర్మన్ శ్రీకర్‌రెడ్డి విన్నవించి సహకారం కోరారు.

## సేవలందించిన వైద్య సిబ్బందికి సన్మానం

రాజాపేట, (ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేటమండలంలో సేవ నిర్వహణలో జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిన రాజాపేట ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన డాక్టర్ భరత్‌కుమార్, డాక్టర్ ఎం.సుప్రియ అందుబాటులో ఉన్న ఇతర ఉద్యోగులకు , సిబ్బందికి రఘునాథపురం సర్పంచ్ గాడిపల్లి శ్రావణ్‌కుమార్, వార్డు సభ్యులు బొమ్మ నరేష్, కటకం రఘురాములు, వారిని బుధవారం సన్మానించి అభినందనలు, శుభాకంక్షలు తెలిపారు.

## మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్

తుంగతుర్తి, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త):



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేసినందుకు అందుకు పూర్తిగా సహకరించిన వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు తన్నీరు హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు బుధవారం అసెంబ్లీలో జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డితో కలిసి నియోజకవర్గ కేంద్రానికి 100 పడకల ఆసుపత్రి మంజూరు చేసి 45 కోట్లకు పైగా నిధులు కేటాయించినందుకు నియోజకవర్గ ప్రజల తరపున శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, డిప్యూటీ స్పీకర్ పద్మ, దేవేందర్‌రెడ్డి ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

### తిర్యాని ఎంఈవో వెంకటేశ్వర స్వామి



తిర్యాని,(ప్రభాతవార్త):

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తిర్యాని మండల విద్యాధి కారి ఎం వెంకటేశ్వర స్వామి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం ఎంఈవో మండల విద్యాశాఖ ప్రత్యేక అధికారి ఎస్ రాముతో కలిసి మండలంలోని మోహింద, మాలగూడ, తలండి మండల పరిషత్ ప్రాథమిక పాఠశా లలతో పాటు సుంగాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలను సంద ర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తూ విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామార్థ్యాలను పెంపొందించాలన్నారు. పాఠశాలలకు తరుచుగా గైర్హజరు అయ్యే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారు పాఠశాలలకు క్రమంతప్పకుండా వచ్చేలా చూడాలన్నారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రతి పనిదినం రోజున క్రమం తప్పకుండా విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా రథోత్సవం

### కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పిటీసీ

### దావుల వీరప్రసాద్‌యాదవ్

అర్వపల్లి, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త):



అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా మంగళవారం అర్ధరాత్రి రథోత్స వం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కామెడీ షో, డాన్స్ ప్రోగ్రాం కార్యక్రమాలు జడ్పిటీసీ దావుల వీరప్రసాద్ ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు పా ల్గొన్నారు. రథోత్స వంలో భాగంగా స్వామి అమ్మవార్లను రథంపై ఊరేగింపుగా అర్వపల్లి పురవీధుల్లో ఊరేగించారు.

# తాటిచెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

కోదాడ టౌన్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)

రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరిట ఎన్నో ఏళ్లుగా గీత వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న గీత కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని గౌడ కులస్తులు కోదాడ ఎక్సైజ్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. బుధవారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపురంలో నూతనంగా వెలసిన వెంచర్‌కు తాటి చెట్లుగా అడ్డుగా వస్తున్నాయన్న నెపంతో గౌడ కులస్తులకు ఎటువంటి సమాచారం లేకుండా రాత్రికి రాత్రి 50 నుండి 60 చెట్లను నరికివేసి అనేక ఏళ్లుగా గీత వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న 150



కుటుంబాలకు తీరని అన్యాయం చేశారని అట్టి వ్యాపారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా వ్యాపారస్తుల్లో ఒకరు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగ భాద్యతలు విస్మరించి రియల్ ఎస్టేట్ వ్యాపారులతో చేయి కలిపి పచ్చగా ఉన్న చెట్లను నరికి గీత కార్మికుల పొట్ట కొట్టారని వాపోయారు. ఇదేమిటని ప్రశ్నించిన గౌడ కులస్తులపై మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అ ంటూ గౌరవం లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. తక్షణమే అట్టి వారిపై చర్యలు తీసుకుని గీత కార్మికులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వార్డు కౌన్సిలర్, గౌడ సంఘం నాయకులు అలవాల వెంకట్, కోటయ్య, రామకృష్ణ, సైదయ్య, హరికృష్ణ, బాలకృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మనోహరంగా రామయ్య కళ్యాణం





భద్రాచలంకల్చరల్ (ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయాలి

కురవి,ఫిబ్రవరి08,(ప్రభాతవార్త):

ప్రభుత్వం ద్వారా పెళ్ళి అయిన ప్రతి కుటుంబానికి కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మంజురయ్యే చెక్కులను పంపిణీ చెయాలని తెలంగాణ గిరిజన సంఘం మండల నాయకులు మాలోతు కిషన్‌నాయక్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో తహశీల్దారు ఇమ్మానుయెలుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సర కాలం నుండి




కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయకుండా అధికారులు కాలయాపన చెస్తున్నారని, దీనికి తోడు సంవత్సరం గడుస్తున్నా నేటికి లబ్ధిదారులకు చెక్కులు అందజేయకుండా ఇబ్బందులకు గురిచెస్తున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న చెక్కులను వెంటనే పంపిణీ చెయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట గిరిజన సంఘం నాయకులు బానోత్ కిషన్, ధరంసోత్ గణేష్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## గొర్రెలపై వీధి కుక్కలు దాడి

కురవి(సీరోలు),ఫిబ్రవరి08,(ప్రభాతవార్త):

వీధి కుక్కలు గ్రామాలల్లో స్వైరవిహారం చెస్తూ అనేకమందితో పాటు పశువులపై కూడా దాడి చెసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. దానిలో భాగంగానే సీరోలు మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి వీధి కుక్కలు గొర్రెల మందపై దాడి చెయడంతో 13గొర్రెలు



మృతిచెందడంతోపాటు, మేకలకు గాయాలయ్యాయని గొర్రెల కాపరి తొట అప్పయ్య ఆవేదన వ్యక్తం చెశారు. బుధవారం మండలకేంద్రంలోని పశువైద్య అధికారి గుగులోత్ రాంచంద్‌కు వినతిపత్రం అందజేయడంతోపాటు ప్రభుత్వం అందజేసిన గొర్రెలు వీధి కుక్కల దాడిలో మృతిచెందాయని ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని వెడుకున్నాడు.

## ధరణి పోర్టల్ ద్వారా రైతులకు ఇబ్బంది

మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి08,(ప్రభాతవార్త):

ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వలన చాలామంది గిరిజన, గిరిజనేతర రైతులు ఇబ్బందులు పడుతున్నారని సేవాలాల్ సేనా రాష్ట్ర ప్రధానకార్యదర్శి వెంకన్ననాయక్ అన్నారు. బుధవారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో చెపడుతున్న హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా మహబూబాబాద్ ప్రాంతానికి వచ్చిన సందర్భంగా పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సేవాలాల్ మహరాజ్ జయంతిని ఫిబ్రవరి 15న సెలవు



దినంగా ప్రకటించె విధంగా చర్యలు తీసుకోవాలని, గిరిజన బంధు, గిరిజన యూనివర్సిటీ, గిరిజనుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా పోరాటం చెయాలని కోరారు. విన్నవించుకున్న వారిలో సంఘం నాయకులు దారావత్ మోతిలాల్, గణేష్, దిలీప్, మోహన్, మాలు, బన్సిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## భోజనశాలకు రూ. 25 వేలు విరాళం



నడిగూడెం, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో నిర్మిస్తున్న భోజనశాలకు దాత ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. నడిగూడెం గ్రామానికి చెందిన బీరవల్లి రామిరెడ్డి జ్ఞాపకార్థం భార్య కమలమ్మ రూ. 25 వేలు బుధవారం అందజేసినట్లు ట్రస్టు అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు భోనగిరి ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి




అనంతగిరి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)

సక్రమంగా విధులకు హాజరు కాకుండా గ్రామస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్న పంచాయితీ కార్యదర్శి ఎస్‌కె సైదాబాబుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల పరిధిలోని బొజ్జగూడెం తండాకు చెందిన గ్రామస్తులు బుధవారం జిల్లా పంచాయితీ అధికారికి ఫిర్యాదు చేశారు. కార్యదర్శి సక్రమంగా విధులకు హాజరు కాకపోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఫించన్‌దారులకు బయోమెట్రిక్ లేకపోవడంతో ఫించన్ అందడం లేదని, గ్రామాభివృద్ధి విషయంలో కార్యదర్శి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. కార్యదర్శి అందుబాటులో లేకపోవడంతో గ్రామంలో అనేక పనులు కుంటు పడ్డాయన్నారు. తక్షణమే పంచాయితీ కార్యదర్శిపై చర యలు తీసుకోవాలని కోరారు.

## పార్టీ నుండి సస్పెండ్



అనంతగిరి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)

మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా ఉన్న గరిడేపల్లి సైదులును పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా, పార్టీ క్రమశిక్షణ చర్యలకు పాల్పడినందున సైదులును పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. గరిడేపల్లి సైదులుకు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఎవరు వ్యవహరించినా ఉపేక్షించేది లేదని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకువచ్చేందుకు పార్టీ కార్యకర్త_లు, నాయకులు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ గౌరవాధ్యక్షుడు కొండపల్లి వాసు, సీనియర్ నాయకులు దేగ కొండయ్య, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వీరబాబు యాదవ్, మట్టపల్లి రామకోటయ్య, బెల్లంకొండ పరశురాములు పాల్గొన్నారు.

## విద్యారంగానికి బడ్జెట్‌లో ప్రభుత్వం మొండిచేయి : ఎస్ఎఫ్ఐ

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*




రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించి ప్రభుత్వం మొండిచేయి చూపిందని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి కుర్రా సైదానాయక్ అన్నారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ బుధవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటి అధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మరొకసారి విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, విద్యారంగం పట్ల ప్రభుత్వం చిత్తశుద్దిని గుర్తించాలన్నారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు యూనివర్సిటీలో ఉన్న ఉద్యోగుల జీతాలు ఇవ్వడానికి సరిపోవని, పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్‌చార్జీలు పెంచలేదని, విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు మూడావత్ జగన్‌నాయక్, ఎస్ఎఫ్ఐ నాయకులు అకాష్, సమద్, లోకేష్, అనంద్, అకిల్‌సాయి, ఈశ్వర్, శ్రీకాంత్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు బకాయిలు విడుదల చేయాలని పల్లాకు వినతి: చింతరెడ్డి

*మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రైతుబంధు బకాయిలు తక్షణమే విడుదల చేయాలని నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర రైతుబంధు కార్యాలయంలో సంస్థ రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాలో 4లక్షల 70వేల 636 మంది రైతులకు రూ.55578 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ అయ్యాయని పేర్కొన్నారు. ఇంకా సుమారు 8వేల మంది రైతులకు రూ.39కోట్లు మాత్రమే బకాయిలు ఉన్నాయని, ప్రభుత్వం బకాయి నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసే విధంగా పల్లా చొరవ చూపాలని కోరినట్లు పేర్కొన్నారు. అయన వెంట పాధూరి సంజీవరెడ్డి , పులి జగదీష్‌బాబులున్నారు.

## త్రిపేస్ విద్యుత్ సమస్య పరిష్కారించాలని డిఇకి వినతి

*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



త్రిపేస్ విద్యుత్ సమస్య పరిష్కారించాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్ అధ్వర్యంలో బుధవారం డిఇ వెంకటేశ్వర్లుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాటాడుతూ మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని సబ్‌స్టేషన్ నుండి పరిసర ప్రాంతాల గ్రామాలకు సరిపడా త్రిపేస్ విద్యుత్ రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రెండు రోజుల్లో త్రిపేస్ విద్యుత్ ఇవ్వకుంటే డిఇ కార్యాలయాన్ని ముట్టడిసా్తమన్నారు. అయన వెంట రైతులున్నారు.

## నర్సాపురం ప్రజలకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి: వేణుగోపాల్‌రెడ్డి

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు దామరచర్ల మండలం నర్సాపురం గ్రామంలో చేసిన వ్యాఖ్యలను బుధవారం కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. స్థానిక రాజీవ్‌భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగానికి లోబడి పనిచేయాల్సిన ఎమ్మెల్యే బెదిరింపులు చేయడం సరైంది కాదన్నారు. ప్రజల పన్నులతో చేసే అభివృద్ధి పనులు తన సొంత డబ్బుగా చెప్పడం విడ్డూరమన్నారు. 5లక్షల కోట్ల అప్పుల బారాన్ని మోసిన దౌర్భాగ్యులు బిఅర్ఎస్ పాలకులని, తక్షణమే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బసవయ్య, పోలగాని వెంకటేష్‌గౌడ్, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి గౌస్, ఇమ్రాన్ , అబ్దుల్లా, మస్తాన్, శరత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వ్యాఖ్యలు వక్రీకరించి ప్రచారం చేయడం సరైంది కాదు

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



ఐదు రోజుల క్రితం దామరచర్ల మండలం నర్సాపురం గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణ సభలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడిన మాటాలను కొంతమంది ఉదేశ్యం పూర్వకంగా వక్రీకరించి సోషల్‌మీడియాలో వైరల్ చేశారని బిఅర్ఎస్ పార్టీ యువజన, విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏరాప్టు చేసిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్, యువజన ఉపాధ్యక్షులు ఎర్రమాల దినేష్‌లు మాట్లాడుతూ పార్టీ నుండి పొందిన లబ్దిని గుర్తు చేసూ్త అన్నటువంటి మాటలను ప్రతిపక్ష పార్టీలు వక్రీకరించి ప్రచారం చేయడం సరైంది కాదని, అభివృద్దిలో ఎమ్మెల్యేతో పోటీ పడాలని పేరొ్కన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగంతుల నాగభూషణం, కిరణ్, శ్రీకాంత్, అంజియాదవ్, శివనాయక్, దత్తునాయక్, పవన్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటా

*త్రిపురారం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్త నర్సయ్య కుటుంబానికి అండగా ఉంటానని సిఎల్‌పి మాజీ నేత కుందూరు జానారెడ్డి తనయులు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జైవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కామారెడ్డిగూడెంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నర్సయ్య దశదినకర్మలో అయన పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, నాయకులు మందడి రమణారెడ్డి, మారయ్య, మాజీ సర్పంచ్ జానయ్య, జానస్సన్ తదితరులు పాల్గొన్నారు.



## నెంబర్ రిజిస్ట్రేషన్ లేని 20 ద్విచక్రవాహనాలు సీజ్

### -మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నర్సింహులు

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

నెంబర్ రిజిస్ట్రేషన్ లేకుండా వాహనాలు నడిపితే సీజ్ చేసా్తమని మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ డి.నర్సింహులు అన్నారు. బుధవారం రాత్రి మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం శివారు హాలియా మెయిన్ రోడ్డుపై ఎస్ఐ తన సిబ్బందితో నెంబర్ రిజిస్ట్రేషన్ లేని 20 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ లేని వాహనాలు రోడ్లపై వస్తే కేసులు నమోదు చేసా్తమన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరూ హెల్మెంట్ ధరించాలని, ద్విచక్రవాహనాలకు సంబంధించిన ధృవీకరణపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగియుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ ఉమాపతి, హెడ్ కానిస్టేబుల్ శంకర్‌గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో కూడా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని నార్కట్‌పల్లి మండల వైద్యఅధికారి సారా సుల్తానా అన్నారు.కంటి వెలుగు కార్యక్రమ అమలులో భాగంగా మండలంలోని చెర్వుగట్టు, నార్కట్‌పల్లి గ్రామ పంచాయితీలలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నందున ప్రజలు అధిక సంఖ్యలో ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.

## బోధనను నిలిపివేసిన భాషా పండితులు

*చిట్యాలరూరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:*

చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9,10 తరగతుల విద్యార్థులకు తెలుగు పండితులు చంద్రశేఖర్ బుధవారం బోధన నిలిపివేసి నిరసన తెలిపారు. ఉన్నత పాఠశాలలో తెలుగు, ఉర్దు, హిందీ బోదించే బాషా పండితులకు మిగిలిన సబ్జెక్టుల మాదిరిగా సమాన హోదా కల్పించి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పండిత ఐక్య దవేదిక పిలుపు మేరకు తరగతులు నిలిపివేసి నిరసన తెలిపారు. దీంతో 8 రోజుల నుండి తెలుగు, హిందీ సబ్జెక్టులు బోధించే వారు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.


## లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తి రిమాండ్‌కు

*తిప్పర్తి,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

మండలంలోని గోదావరి గూడ గ్రామానికి చెందిన ఒక మహిళను అదే గ్రామానికి చెందిన గంగయ్య అనే వ్యక్తి తరచూ వేధింపులకు గురిచేస్తున్నాడు. కాగా ఈ నెల 5న మహిళ భర్త ఇంటిలో లేని సమయంలో తన కూతురితో ఉండగా బాధితురాలి ఇంటిలోకి ప్రవేశించి లైగింకంగా బలవంతం చేశాడని సదరు మహిళ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ,దీనిపై కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు పంపినట్టు తిప్పర్తి ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

## తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత కిశోరుడు

*తుంగతుర్తి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:*



తుంగతుర్తి నియోజకవర్గాన్ని విద్యా, వైద్యం, సాగు రంగాల్లో అభివృద్ధికి పాటుపడుతున్న జనం మెచ్చిన నాయకుడు అభివృద్ధికి పాటుపడుతున్న జనం మెచ్చిన నాయకుడు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమాన్ అని టీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు తాటికొండ సీతయ్య ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రికి నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆద్వర్యంలో మెయిన్ రోడ్డుపై సీఎం కేసీఆర్, మంత్రులు జగదీష్‌రెడ్డి, హరీష్‌రావు, ఎమ్మెల్యే కిషోర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండగాని రాములుగౌడ్, మండల సర్పంచుల పోరం అద్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, కటకం వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, చెరుకు పరమేస్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేక ఆగిపోయిన బియ్యం పంపిణీ

## -రేషన్ డీలర్‌లను నిలదీసిన లబ్ధిదారులు

## -అయోమయంలో అధికారులు

*గుండాల, ప్రభాతవార్త :*
ప్రతి నెల ప్రభుత్వ చౌకదుకాణాల నుండి లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన బియ్యానికి ఈ పాస్ మిషన్‌లకు అనుమతులు లేకపోవడంతో 8వ తారీఖు గడిచి పోతున్నా బియ్యం పంపిణీ నిలిచిపోతుంది. ప్రతి నెల వాస్తవంగా 5వ తారీఖు లోపు ఈ పాస్ మిషన్‌ల ద్వారా రేషన్ షాపుల్లో వినియోగదారులకు బియ్యం పంపిణీ జరగాల్సి ఉంది. గత రెండు మాసాలుగా ఈ పాస్ మిషన్‌లకు సకాలంలో అనుమతులు ఇవ్వకపోవడంతో నెలలో 20వ తారీఖు గడిచిన పోయేదాక బియ్యం పంపిణీ చేయలేని పరిస్థితి చోటుచేసుకుంటుంది. ఇదిలా ఉండగా జనవరి 1, 2015 నుండి ప్రతి నెల యూనిట్ లబ్ధిదారుడికి 6 కిలోల బియ్యం చొప్పున పంపిణీ చేసే ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కోవిడ్ దృష్ట్యా 2019 నుండి ప్రతి రేషన్‌కార్డులోని లబ్ధిదారునికి యూనిట్‌కు 10 కిలోల బియ్యం చొప్పున పంపిణీ చేస్తూ వస్తున్నారు. అదే అంత్యోదయ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం ప్రతి నెల ఇచ్చే 35 కిలోలతో పాటు యూనిట్‌కు అదనంగా 5 కిలోల బియ్యాన్ని ఈ పాస్ మిషన్‌ల ద్వారా జరుగుతుండేది. జనవరి నెల నుండి ప్రతి యూనిట్ లబ్ధిదారుడికి కేవలం 5కిలోల బియ్యం మాత్రమే పంపిణీ జరుగుతుంది. అదే అంత్యోదయ కార్డు లబ్ధిదారులకు మాత్రం ప్రతి నెల ఇచ్చే 35 కిలోల బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా అందిస్తున్నారు. ఇదిలా ఉండగా కోవిడ్ 2019 దృష్ట్యా రేషన్ షాపుల ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేసే బియ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 5 కిలోలు, కేంద్ర ప్రభుత్వం మరో 5 కిలోల చొప్పున అందించేది. ప్రస్తుతం కేవలం యూనిట్‌కు 5 కిలోల బియ్యాన్ని మాత్రమే పంపిణీ చేస్తూ సివిల్ సప్లై అధికారులు చేతులు దులుపుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 515 రేషన్ షాపుల ద్వారా 20, 31,76 రేషన్ కార్డులు ఉండగా వాటి పరిధిలో 62,65,24 యూనిట్లు కలిగి ఉన్న, అలాగే 13,56,9 అంత్యోదయ కార్డులు ఉండగా వాటి పరిధిలో 35,66,3 యూనిట్లకు ఈ పాస్ మిషన్‌ల ద్వారా 69,18.470 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఈ పాస్ మిషన్‌ల ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ జరుగుతుండేది. ఇటీవల గత ఏనిమిదేండ్ల క్రితం జరుగుతున్న 6 కిలోల బియ్యానికి బదులు మరో కిలో తగ్గించి కేవలం 5 కిలోల బియ్యాన్ని మాత్రమే పంపిణీ చేస్తున్నారు. అది కూడా ప్రతి నెల 10,15వ తేదీలు గడిస్తే తప్ప ఈ పాస్ మిషన్‌లకు అధికారుల నుండి అనుమతులు లభించడంలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గతంలో తరహా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ప్రతి యూనిట్‌కు 10 కిలోల బియ్యం చొప్పున సరఫరా చేసి నిలువ నీడ లేని నిరుపేద కుటుంబాలకు ఏ మేరకు ఆపన్నహస్తం అందిస్తారో వేచిచూడాల్సి ఉంది...

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



*వలిగొండ, ప్రభాతవార్త :*
కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఉలిపే మల్లేశం అన్నారు. బుధవారం మండలంలోని నాతాళ్లగూడెంలో మండలంలోని వర్కటపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో కంటి వెలుగు శిబిరంను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ .. కంటిదోషాలు ఉన్న రోగులు ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం పేద ప్రజల సౌకర్యార్థం ఈకార్యక్రమాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోటోళ్ళ పార్వతమ్మ, మోటేనర్సింహా, ప్రవీణ్‌రెడ్డి, వైద్యులు స్వామి, స్వప్న, వైద్యసిబ్బంది సత్యవతి, రమణ, శ్రీనివాస్, శివ, శంకర్, వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ నాయకుల ముందస్తు అరెస్టు

*వలిగొండ, ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యారంగానికి ప్రభుత్వం ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన తెలిపే సందర్భంగా వారిని స్టేషన్కిపోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్వంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వేముల నాగరాజు, పోలేపాకవిష్ణు, చింటూ, చంటి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంతోనే పేదలకు మేలు

## -పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య

*గుండాల, ప్రభాతవార్త :*
కన్నతల్లి లాంటి కాంగ్రెస్‌ను ఆశీర్వదించి అధికారంలోకి తీసుకువస్తే నిలువ నీడ లేని నిరుపేదలకు ఆదుకుంటామని పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం ఆయన మండలంలోని మాసానుపల్లి, సీతారాంపురం, వెల్మజాల, కొమ్మాయిపల్లి గ్రామాలలో నిర్వహించిన పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఇందిరమ్మ రాజ్యంతోనే పేదలకు మేలు జరుగుతుందని, గరీబీ అటాబో నినాదంతో నిలువ నీడ లేని పేదలకు భరోసా కల్పించడం జరిగిందని, గతంలో ఎన్నికలు ఇచ్చిన హామీల మేరకు ఏట కాలంలో రైతులకు ఋణమాఫీ చేసిందన్నారు. అధికారంలోని కేంద్ర, రాష్ట్ర





ప్రభుత్వాలు కల్లిబొల్లి మాటలు చెపుతూ కాలం వెల్లదీస్తున్నారే తప్ప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు అండెం సంజీవ్‌రెడ్డి మాట్లాడుతూ .. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రతి గుడిసె లేని నిరుపేదకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించాలని ఏకకాలంలో ఋణమాఫీ నిధులను రైతుల ఖాతాలో జమ చేయాలని, నిరుద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు నిరుద్యోగ భృతి చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలకు ప్రజల నుండిఅపూర్వస్పందన లభించింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులువీర నరబు యాదగిరిగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, వైస్ చైర్మన్ పీ.యాదలక్ష్మి, నాయకులు, కోలుకొండ యాదగిరి, మంచుయాదగిరి ఏలూరిరామారెడ్డి, పొన్న నరేష్, పొనగానినారాయణగౌడ్, కారుపోతుల లింగస్వామి, పాలడుగు చిన్నఐలయ్య, భీమిడి అనిత రవికుమార్, సంఘీ అలివేలు వెంకట్రాది, జోగు శ్రీశైలం, వెల్లంకి సోమిరెడ్డి, కొండబోయిన నర్సింహా, గూడ కుమార్, మంద రాములు, సింగారం నర్సింహా, బింగి నాగేష్, కీమిడి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*



తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామానికి చెందిన దొంకెన భిక్షపతి రూ.30వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బుధవారం ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, జడ్పీవైస్‌చైర్మన్ బిక్కు నాయక్, ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంకెని మల్లేశం, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మండల కో.ఆప్షన్ మెంబర్ రహతమ్ షరీఫ్, మండల మహిళా అధ్యక్షురాలు గోనే శోభ, గ్రామశాఖ అధ్యక్షులు గోనే జహంగీర్, మాజీ సర్పంచ్‌లు సింగం వెంకటేషం, ధర్మారపు యాదగిరి, వార్డునెంబర్‌లు గోధుమకుంట రాములు, తోట సుజాతమల్లేశం, బీఆర్ఎస్ గ్రామయూత్ అధ్యక్షులు బండారు శ్రీశైలం, గ్రామ ఎస్సీ సెల్ విభాగం తూటి స్వామి, గ్రామ రైతు విభాగ అధ్యక్షులు ముత్యాల కృష్ణమూర్తి, గోధుమ కుంట నర్సింహులు, గ్రామ కో.ఆప్షన్ నెంబర్ ఎం.డీ ఉమర్, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## -ఎంపీపీ సుశీల, జడ్పీవైస్‌చైర్మన్ బిక్కునాయక్, సర్పంచ్ వనిత శ్రీనివాస్

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*
రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్‌నాయక్, జడ్పీవైస్‌చైర్మన్ బిక్కు నాయక్, సర్పంచ్ పడాల వనితశ్రీనివాస్‌లు కోరారు. బుధవారం తుర్కపల్లి మండలం కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కంటి సమస్యలతో అనగా కంటి చూపు లేకుంటే కంటిలో పుండ్లు, పొరలు, రేచీకటి ఉంటే, కంటి నుండి ఊసు లేదా నీరు కారుతే, పొరలొచ్చిన వారికే ఆపరేషన్‌లు, దగ్గరి చూపు, దూరం చూపు లాపించిన వారికి అద్దాలు (కండ్ల జోళ్ళు) ఉచితంగా ప్రభుత్వం నుండి ఇస్తారని, కంటికి సంబంధించిన అవసరాలాన్ని ఉచితంగా అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీటీసీ బోరెడ్డి వనజ హనుమంతరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ జినుకల శ్యాంసుందర్,



పీహెచ్‌సీ డాక్టర్ సుదీర్‌రెడ్డి, ఎంపీడీవో మానే ఉమాదేవి, సీహెచ్‌వో రాజయ్య, కో.ఆప్షన్ రహమత్, పంచాయతీ కార్యదర్శి శైలజ, కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్‌లు పుట్ట సునీత, పత్తిపాటి పారిజాత, ఆశావర్కర్లు వరలక్ష్మి, పీహెచ్‌సీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.